
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
కోనసీమ
జిల్లా వార్తలు
శుక్రవారం 19 సెప్టెంబరు 2025 | 5

నేడు జేసీ చాంబర్‌లో ఓపెన్‌హౌస్

అమలాపురం, సెప్టెంబరు18(ఆంధ్రజ్యోతి): శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్థానిక జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో రెవెన్యూ కేర్, ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు జేసీ నిషాంతి ఓ ప్రకటనలో తెలిపారు. అమలాపురంలోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పౌరసరఫరాల విభాగాల్లో పనిచేసే సిబ్బంది తమ ఉద్యోగ సంబంధిత సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.



జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

అమలాపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను గురువారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమలాపురంలోని కలెక్టరేట్ చాంబర్‌లో మహేష్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ మీనాకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాలను సమర్థవంతంగా అమలుచేయడం వంటి అంశాలతోపాటు జిల్లాలో నెలకొన్న శాంతిభద్రతల సమస్యలపై చర్చించుకున్నారు. బాధ్యతలు చేపట్టిన ఎస్పీని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కలెక్టర్ మహేష్‌కుమార్‌ను కలిసిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



జనసేన శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ

శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న జనసేన ఎమ్మెల్యేలు దేవ, గిడ్డి

మలికిపురం,సెప్టెంబరు18(ఆంధ్రజ్యోతి): అమరావతిలో గురువారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇందుకోసం జిల్లాలోని ఎమ్మెల్యేలంతా ముందుగానే తరలివెళ్లారు. వారిలో జనసేనకు చెందిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కూడా ఉన్నారు. ఈ సమావేశాల్లో భాగంగా గురువారం జనసేన శాసనసభా పక్ష కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు దేవ, గిడ్డి పాల్గొని అసెంబ్లీలో ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చించారు.



రోడ్డుపక్కనే లారీ ఆపి ఆటోలో ఎక్కించి రైతులకు అందజేస్తున్న యూరియా బస్తాలు

యూరియాపై విజిలెన్స్!

యూరియా అక్రమ దందాకు అడ్డుకట్ట

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

యూరియాపై భిన్నవాదనలు.. అధికారులు కొరత లేదంటున్నారు.. రైతులు కొరత అంటూ ఆందోళన చెందుతున్నారు. అవసరానికి సరిపడా పంపిస్తున్నామని ప్రభుత్వం గణాంకాలతో సహా చెబుతోంది. అయితే రైతులు మాత్రం అడపాదడపా ఇబ్బందులు పడుతూనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో విజిలెన్స్ రంగంలోకి దిగింది. యూరియా పంపిణీ చేస్తున్న ఆర్ఎస్‌కే, సొసైటీలు, ఎరువుల షాపులపై నిఘాపెట్టింది. కొరత లేనప్పటికీ సమస్య ఎక్కడ ఉత్పన్నమవుతుందనే విషయాన్ని నిగ్గు తేల్చే పనిలో నిమగ్నమైంది. గత నెల 23న విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగారు. సొసైటీలు, రైతు సేవా కేంద్రాలు, రిటైల్ షాపుల్లో మూడు జిల్లాల్లో మూడు ప్రత్యేక బృందాలు నిరంతరం సంచరిస్తూ తనిఖీలు చేస్తున్నాయి. రికార్డులు సరిగా లేకపోయినా, నిల్వ, అమ్మకానికి పొంతన కుదరకపోయినా కేసులు నమోదు చేస్తున్నారు. ఈనెల 18వ తేదీ వరకూ 99 తనిఖీలు చేసి 6(ఏ) కేసులు 16 నమోదు చేశారు. మూడు జిల్లాల్లో రూ.99.59 లక్షలు విలువైన 318 టన్నుల ఎరువులు సీజ్ చేశారు. వీటిలో 130 టన్నుల యూరియా ఉంది. రికార్డులు సక్రమంగా లేని 31 కేసుల్లో రూ. 2 కోట్ల విలువైన 722 టన్నుల యూరియా విక్రయాలు నిలుపుదల చేశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలో తాజాగా విజిలెన్స్, వ్యవసాయాధికారుల తనిఖీల్లో రెండు లారీల్లో అక్రమంగా తెచ్చిన 548 బస్తాల యూరియా స్వాధీనం చేసుకోవడంతోపాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

సీజ్ చేస్తున్నారు.. తరలించేస్తున్నారు!

గతంలో సీజ్ చేసిన ఎరువులను కేసు పరిష్కారం కాబడే వరకూ రిలీజ్ చేయడం జరిగేది కాదు. దీంతో నెలల తరబడి ఎరువులు గోదాముల్లో ఉండేవి. ఇప్పుడు యూరియా సీజ్ చేస్తే 24 గంటల్లో అవసరం ఉన్న చోటికి తరలిస్తున్నారు.

- మూడు జిల్లాలకు 3 టీమ్‌లు ఏర్పాటు
- 99 చోట్ల తనిఖీలు.. 16 కేసులు నమోదు
- రూ.99.59 లక్షల విలువైన ఎరువులు సీజ్
- గొల్లప్రోలు మండలం 548 బస్తాలు పట్టివేత



గొల్లప్రోలు మండలంలో సీజ్ చేసిన రెండు లారీలు

సమస్య ఉంటే డయల్ 80082 03262



యూరియా సరఫరాపై అప్రమత్తంగా ఉన్నాం. విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేసి అక్రమాలపై కేసులు పెడుతున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువకు విక్రయించడం తదితర అక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే 80082 03262 నెంబరుకు సమాచారం ఇవ్వాలి.

- స్నేహిత, విజిలెన్స్ అధికారి, ఉమ్మడి తూర్పుగోదావరి

అక్రమ దందా..అడ్డంగా చిక్కారు!

- అక్రమ మార్గాల్లో యూరియా
- బ్లాక్‌మార్కెట్‌లో బస్తా రూ.400
- నలుగురిపై కేసు..అరెస్టు

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): యూరియాపై ప్రభుత్వం, అధికారులు ఎంత నిఘా ఉంచినా అక్రమ మార్గాల్లో తరలిపోతోంది. ఇతర ప్రాంతాల నుంచి యూరియాను లారీల్లో తెచ్చి బ్లాక్‌మార్కెట్‌కు తరలించి బస్తాపై అదనంగా రూ.400-500 వరకూ సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు ఎరువుల డీలర్లు గ్రామాల్లోకి నేరుగా లారీలు తెచ్చి విక్రయాలు సాగిస్తున్నారు.గొల్లప్రోలు మండలం తాటిపర్తి, వన్నెపూడి గ్రామాల్లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని, షాపులకు రావాల్సిన నిల్వలు పక్కదోవ పట్టిస్తున్నారని అందిన ఫిర్యాదులపై విజిలెన్స్ సీఐ ఐ.గోపాలకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీ పి.స్వాతి, గొల్లప్రోలు మండల వ్యవసాయాధికారి కేవీవీ సత్యనారాయణ తనిఖీలు చేపట్టారు. తాటిపర్తి గ్రామ శివారులో వన్నెపూడి రోడ్డులో యూరియా లోడుతో రెండు లారీలను గుర్తించి విచారణ చేపట్టారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ద్వారపూడి రైల్వే ర్యాక్ నుంచి 450 బస్తాల ఎన్ఎఫ్ఎల్ యూరియా తాటిపర్తి నాగదుర్గా ఏజన్సీస్‌కు లారీలో తెచ్చారు. అయితే షాపు నిర్వాహకుడు సదరు లారీని షాపు వద్దకు రానివ్వకుండా వేరే ప్రాంతంలో నిలపమని చెప్పి ఆటోలు, మోటార్ సైకిళ్ల ద్వారా 127 బస్తాల యూరియా తరలించినట్టు లారీ డ్రైవర్ తెలిపారు. మరో లారీలో 450 బస్తాల యూరియాను ద్వారపూడి రైల్వే వేగన్ నుంచి తాటిపర్తిలోనే నాగదుర్గా ఏజన్సీస్‌తోపాటు దుర్గా సరస్వతి ట్రేడర్స్‌కు తీసుకువచ్చారు. ఇందులో 225 బస్తాల వంతున రెండు షాపులకు తీసుకోవాలని చెప్పారని లారీ డ్రైవర్ తెలిపారు. నాగదుర్గా ఏజన్సీస్‌కు వచ్చిన స్టాకును వన్నెపూడిలో రోడ్డుపై నిలిపి రూ.400 వంతున విక్రయించినట్టు అధికారుల విచారణలో వెల్లడైంది. తాటిపర్తి డీలర్లకు ఈ స్టాకు హోల్‌సేల్ డీలర్లుగా ఉన్న సామర్లకోట మండలం పెదబ్రహ్మదేవం లక్ష్మీ కల్యాణి ఎంటర్‌ప్రైజెస్, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఏజన్సీస్ నుంచి పంపినట్టు గుర్తించారు. యూరియా అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు గుర్తించి రెండు లారీలతోపాటు 548 బస్తాల యూరియా స్వాధీనం చేసుకున్నారు. వీరు తనిఖీలు చేస్తున్న సమయంలోనే ఈ పోస్ మిషన్ ద్వారా నాగదుర్గా ఏజన్సీస్ ప్రతినిధి రైతుల వేలి ముద్రలు తీసుకునేందుకు ప్రయత్నిస్తుండగా సదరు మిషన్‌ను సైతం సీజ్ చేశారు. వీటిని గొల్లప్రోలు పోలీసులకు అప్పగించారు. విజిలెన్స్ వ్యవసాయాధికారుల తనిఖీలు గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకూ కొనసాగాయి.

నలుగురి అరెస్టు

యూరియా అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ చేసి అధిక ధరలకు విక్రయించడం, ఈపోస్ యంత్రాలను దుర్వినియోగం చేసి రైతుల వేలి ముద్రలు సేకరించి తప్పుడు రికార్డులు సృష్టించేందుకు ప్రయత్నించడం తదితర అంశాలపై ఏవో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు రెండు కేసులు రిజిస్టర్ చేశామని పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్ తెలిపారు. తాటిపర్తి నాగదుర్గా ఏజన్సీస్ నిర్వాహకుడు దాసం శ్రీనివాస్, హెల్పర్ కర్రెడ్ల కనక వీరబాబు, మండపేట మండలం ద్వారపూడికి చెందిన డ్రైవర్లు కొటారి వీరబాబు, గుత్తుల దుర్గారావులపై కేసు నమోదు చేశామని, వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు.

బుధవారం లైసెన్స్ రద్దు చేసినా..

తాటిపర్తిలోని నాగదుర్గా ఏజన్సీస్‌కు 30 టన్నుల యూరియా రాగా, దానిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు రైతుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో వ్యవసాయాధికారి సత్యనారాయణ బుధవారం తనిఖీలు చేసి దగ్గరుండి ఎమ్మార్పీ ధరలకు విక్రయించడంతో పాటు లైసెన్స్ రద్దు చేశారు. అయినా లెక్క చేయకుండా యూరియా బ్లాక్‌మార్కెట్‌కు తరలించడం గమనార్హం.

ఆర్థిక సాయం పొందాలంటే..



- ఆటో కార్మికులు ఈ నిబంధనలు పాటించాల్సిందే
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు నేటితో గడువు ముగింపు
- రవాణాశాఖకు 24న అందనున్న తుది జాబితా
- అక్టోబరు 1న బ్యాంకు ఖాతాలకు ఆర్థిక సాయం
- సచివాలయాలకు క్యూ కడుతున్న ఆటో కార్మికులు

6



అంబాజీపేటలో విద్యార్థుల నోట్స్‌ను పరిశీలిస్తున్న డీఈవో సలీంబాషా

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి

జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా

అంబాజీపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పదో తరగతి ఫైనల్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీంబాషా సూచించారు. అంబాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌ను గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు. వారి కోసం ఉపాధ్యాయులు అదనంగా రెండు గంటలపాటు పనిచేసి వారికి ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకూ ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గత ఏడాది డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా 91 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆదేశించినట్టు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలతో చదివించాలన్నారు. పాఠశాలకు రానివారిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. అవసరమైతే వారి ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థుల నోట్‌బుక్స్ వర్కులను పరిశీలించారు. ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నారా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, ఎం.ప్రకాష్, హెచ్ఎం సాయిరాం, పీడీ కె.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

శంషాబాద్‌కు వెళ్లే బస్సు సర్వీసుల సమయాల్లో మార్పులు

అమలాపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే బస్సు సర్వీసుల వేళల్లో స్వల్ప మార్పులు చేసినట్టు జిల్లా ప్రజారవాణాధికారి ఎస్టీపీ రాఘవకుమార్ తెలిపారు. బుధవారం నుంచి ఈ వేళలు అమలులోకి వచ్చినట్టు తెలిపారు. ఉదయం 5.30 గంటలకు బయలుదేరాల్సిన సర్వీసు నంబరు 2456 5 గంటలకు బయలుదేరుతుందని, 7.30 గంటలకు బయలుదేరాల్సిన సర్వీసు నంబరు 23545 7 గంటలకు, మధ్యాహ్నం 12.30గంటలకు బయలుదేరాల్సిన సర్వీసు నంబరు 12 గంటలకు మార్పులు చేసినట్టు తెలిపారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలని రాఘవకుమార్ కోరారు.

యానాం సబ్ జైలులో ఎన్ఐఏ తనిఖీలు

- సంచలన హత్య కేసులో ప్రధాన నిందితుడిపై ఆరా

7

వాడపల్లి వెంకన్న ఆలయ చైర్మన్‌గా వెంకట్రాజు



ఆత్రేయపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ముదునూరి వెంకట్రాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాలకు చైర్మన్లు ఎంపిక చేస్తూ గురువారం సాయంత్రం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తోంది. గత నెలలో వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన అర్హత గలవారు దరఖాస్తు చేసుకున్నారు. కష్టించి పనిచేసి ఆధ్యాత్మిక సేవా భావాలు ఉన్నవారికి కూటమి ప్రభుత్వం ధర్మకర్తల మండలిలో చోటు కల్పించనుంది. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు విధేయుడుగా ఉన్న ఆత్రేయపురం గ్రామానికి చెందిన మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజును నియామకానికి బండారు కృషిచేశారు. ప్రభుత్వం ముదునూరి వెంకట్రాజు నియామకానికి ఖరారు చేయడంతో విధేయతకు పట్టగట్టినట్టయింది. పార్టీ కష్టకాలంలో బండారు వెంట నడిచిన ముదునూరికి చైర్మన్ గిరి దక్కింది. అక్టోబరు 10 నుంచి 18వ తేదీ వరకూ నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందే ధర్మకర్తల మండలి కొలువుదీరనుంది. ఈ మేరకు 17 మంది ధర్మకర్తలతో నూతన పాలకవర్గం రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనరు ఉత్తర్వులతో ఏర్పడుతుందని చెబుతున్నారు. మంచి ముహూర్తం నిర్ణయించుకుని పాలకమండలి ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహించనున్నారు. చైర్మన్‌గా నియమితులైన వెంకట్రాజును కూటమి నాయకులు పలువురు అభినందించారు.



ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

త్వరితగతిన రైల్వే లైన్ పూర్తికి కృషి : ఎంపీ

మలికిపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కోనసీమలో నర్సాపురం-కోటిపల్లి రైల్వేలైన్ పనులు త్వరితగతిన పూర్తి అయ్యేందుకు కృషి చేస్తున్నట్టు అమలాపురం ఎంపీ గంటి హరీష్‌బాలయోగి అన్నారు. రాజోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా గురువారం గుడిమెళ్లంకలో కూటమి నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలైన్ ప్రస్తావన తెచ్చారు. రైల్వేలైన్‌కు నిధుల కొరత లేదని, సాంకేతిక అడ్డంకులు తొలగి పనులు వేగవంతంగా జరిగేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల మధ్య 216 బైపాస్ నిర్మాణం, రాజుల్లంక-రామేశ్వరం మధ్య వశిష్ఠ నదిపై వంతెన నిర్మాణం కోసం రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ సహకారంతో అడ్డంకులు తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎంపీని కలిసిన వారిలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రాపాక రమేష్‌బాబు, అంతర్వేది సొసైటీ అధ్యక్షుడు రావూరి నాగు, ఓగూరి మనోహర్, టీడీపీ నాయకుడు చవ్వాకుల వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి

బైక్ దొంగల అరెస్టు .. ఆరు వాహనాలు స్వాధీనం

7

ఆర్థిక సాయం పొందాలంటే..



- ఆటో కార్మికులు ఈ నిబంధనలు పాటించాల్సిందే
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు నేటితో గడువు ముగింపు
- రవాణా శాఖకు 24న అందనున్న తుది జాబితా
- అక్టోబరు 1న బ్యాంకు ఖాతాలకు చేరనున్న ఆర్థిక సాయం
- సచివాలయాలకు క్యూలు కడుతున్న ఆటో, మ్యాక్సీ, క్యాబ్ కార్మికులు

- అమలాపురం, సామర్లకోట/ఆంధ్రజ్యోతి

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికుల కుటుంబాలకు విజయదశమి పర్వదినం రోజైన అక్టోబరు 2 నుంచి అందించనున్న ఆర్థిక సహాయం కోసం అర్హులైన ఆటో కార్మికులు దరఖాస్తులు చేసుకునేందుకు సచివాలయాల వద్ద క్యూలు కడుతున్నారు. రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని గత నెల 15వ తేదీ నుంచి అమలులోకి తీసుకురావడంతో ఆటో కార్మికుల జీవనోపాధిపై ప్రభావం తీవ్రంగా పడింది. దీని ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేపడుతున్న నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్-6 సక్సెస్ సభలో ఆటో కార్మికుల కుటుంబానికి ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.15వేల వంతున ఆర్థిక సహాయాన్ని అక్టోబరు 2 నుంచి అందజేస్తారని ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో రోడ్లు, ట్రాన్స్‌పోర్టు శాఖ ఇటీవల కొన్ని మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసింది. జీవో ఎంఎస్ నంబరు 33లో ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర సౌకర్యాన్ని కల్పించేందుకు విధివిధానాలను రూపకల్పనచేసి ఉత్తర్వులు విడుదల చేసింది. ముఖ్యంగా ఆటోరిక్షా, మోటారు క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ పథకం కింద ప్రభుత్వం రూ.15 వేలు వంతున ఆర్థిక సహాయం అందజేయనుంది. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయంతో ఆటోలకు బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మరమ్మతులు, ఇతర అవసరాల కోసం ఈ సహాయం అందే

నిబంధనలు ఇలా..

- జిల్లావ్యాప్తంగా బుధవారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఈ దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.
- ఈ పథకం కింద అర్హత పొందేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ పొందిన ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్‌లకు అర్హత ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్సులు కూడా ఉండాలి.
-ఏపీలో జారీచేసిన ఆటోరిక్షా లైట్ మోటారు వాహనాన్ని నడపడానికి చెల్లుబాటయ్యే లైసెన్సు ఖచ్చితంగా ఉండాలి. ఏపీలో రిజిస్టర్ అయిన వాహనం అయి ఉండాలి. మోటారు క్యాబ్, మ్యాక్సీ క్యాబ్‌ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఖచ్చితంగా ఉండాలి. ఆటో రిక్షా విషయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోయినా, 2025-26 సంవత్సరానికి అనుమతిస్తారు. ఒక నెలలోపు ఆ సర్టిఫికెట్ పొందాల్సి ఉంటుంది.
- ప్యాసింజర్ ఆటో రిక్షా, మోటారు క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ యజమానులకు వర్తిస్తుంది. బీపీఎల్‌కు దిగువన ఉండాలి. ఖచ్చితంగా రేషన్‌కార్డు కలిగి ఉండాలి.
- దరఖాస్తుదారు లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగి లేదా పెన్షనర్‌గా ఉంటే అనర్హులు. పారిశుధ్య కార్మికులకు మినహాయింపు ఉంటుంది.
- ఇంటి విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలి.
- దరఖాస్తు తేదీకి ముందు 12 నెలలు సగటున లెక్కిస్తారు.
- సదరు వాహనంపై ఎలాంటి పెండింగ్ బకాయిలు, చలానాలు ఉండకూడదు.
- ఆటో కార్మికుడు మాగాణి అయితే మూడు ఎకరాలు, మెట్ట అయితే పది ఎకరాల్లోపు ఉండాలి.
- పట్టణ ప్రాంతాల్లో వెయ్యి చదరపు అడుగులకంటే ఎక్కువ నివాసం, వాణిజ్య భవనాలు ఉండకూడదు.
- కొత్త దరఖాస్తులు స్వీకరణ.. ఈనెల 15 నాటికి వాహనాల జాబితా, రిజిస్ట్రేషన్ నంబరు, యజమాని పేరు, చిరునామా, ఫోన్ నంబరుతో కూడిన వివరాలను ప్రభుత్వం జీఎస్‌డబ్ల్యూఎస్‌కు అందిస్తోంది.
- తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా 2023-24లో ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా విశ్లేషిస్తారు.
- కొత్త లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 19 వరకూ మాత్రమే అవకాశం ఉంది. 22 నాటికి సచివాలయం, మండల, జిల్లా స్థాయి క్షేత్ర పరిశీలన పూర్తిచేస్తారు. తుది జాబితా 24కి సిద్ధం చేస్తారు.
- లబ్ధిదారుల జాబితాను కార్పొరేషన్‌ల వారీగా జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం 24 నాటికి రవాణా శాఖకు పంపుతుంది.
- ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబరు 1న బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు.





వికసించిన 11 బ్రహ్మకమలాలు

అంబాజీపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అరుదుగా లభించే పుష్పాల్లో బ్రహ్మకమలాలు ఒకటి. బ్రహ్మకమలాలు వికసించిన ఆ ఇంట మంచి జరుగుతుందని ప్రజల విశ్వాసం. శివునికి అత్యంత ప్రీతికరమైన బ్రహ్మకమలాలు అంబాజీపేట వీరభద్ర థియేటర్ సమీపంలోని బిక్కిన్న వీరన్న ఇంటిలో సుమారు 11 బుధవారం అర్ధరాత్రి వికసించాయి. మంచి సువాసన కలిగిన అందంగా ఉన్న పుష్పాలు అందరినీ అబ్బురపరిచాయి.



- కాకినాడ కార్పొరేషన్/ఆంధ్రజ్యోతి



ఉచిత శిక్షణతో.. ఉపాధ్యాయ కొలువులు

- బడుగు, బలహీనవర్గాల యువతకు రాష్ట్ర ప్రభుత్వం గొప్ప అవకాశం
- సాంఘిక సంక్షేమ శాఖ ఆర్థిక సహకారంతో 260 మందికి శిక్షణ.. 60 మందికి ఉద్యోగాలు
- వీరందరికీ కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ
- ఇతర సంస్థల సాయంతో ఆన్‌లైన్‌లో వేలాది మందికి శిక్షణ.. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు

రాష్ట్రప్రభుత్వం ఈసారి మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాల నోటిఫికేషన్, ఖాళీ పోస్టుల భర్తీకే పరిమితం కాలేదు. ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎంతో కష్టపడి చదివి, ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచింది. ఉపాధ్యాయ పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి వీలుగా పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఏర్పాటుచేసింది. ఆర్థికంగా ఉన్న వారు ప్రైవేటు పోటీ పరీక్షా కేంద్రాల్లో తర్ఫీదు పొందుతున్న తరుణంలో పేద, బలహీనవర్గాల వారినీ అదే స్థాయి శిక్షణ పొందేలా ప్రైవేటు పోటీ పరీక్షా కేంద్రంలో చేర్పించి శిక్షణ ఇప్పించింది. ఆ ఫలితం ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారిలో స్పష్టంగా కనిపించింది. కాకినాడ విద్యుత్‌నగర్ శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో సోషల్ వెల్ఫేర్‌శాఖ ద్వారా 260 మంది ఆఫ్‌లైన్ విధానంలో హాస్టల్, భోజన,వసతితో శిక్షణ పొందారు. ఒక్కో అభ్యర్థికి ప్రభుత్వం ఫీజు కింద ఎస్‌జీటీకి రూ.10వేలు, ఎస్ఏకి రూ.12వేలు చొప్పున చెల్లించింది. స్టడీ మెటీరియల్‌కు రూ.3 వేలు, భోజన ఖర్చులు(డైట్) మూడు నెలల కాలానికి రూ.13,500 చొప్పున ఇచ్చారు. ఇక్కడ తర్ఫీదు పొందిన వారిలో 60 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికవడం విశేషం. కాపు వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 651 మందికిగాను 54 మంది, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 601మందికిగాను 45 మంది, బీసీ వెల్ఫేర్ శాఖ ద్వారా ఆన్‌లైన్ విధానంలో శిక్షణ పొందిన 4820 మందికి గాను 246 మంది అభ్యర్థులు ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది ఉపాధ్యాయులైన వారి మాటల్లో..

తండ్రి ఆశయం నెరవేర్చాను



నాది నిరుపేద కుటుంబం. ఆర్థిక పరిస్థితి గట్టెక్కాలంటే ఉద్యోగం సాధించడమే ఏకైక మార్గమని నా తండ్రి చెప్పేవారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో డీఎస్సీ ఉచిత శిక్షణ పొందాను. ఇక్కడ ఇచ్చిన శిక్షణ, హాస్టల్, భోజన వసతులు బాగున్నాయి. రోజువారీ, వారాంతపు టెస్టులు మా విజయంలో ముఖ్య భూమిక పోషించాయి. దీంతో ఎస్టీ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) స్టేట్‌ఫస్ట్ ర్యాంకు సాధించడంతో పాటు ఎస్జీటీలో కూడా ఉద్యోగం పొంది నా తండ్రి ఆశయాన్ని నెరవేర్చాను.

- డి.బాలునాయక్, డీఎస్సీ ఎస్టీ కేటగిరీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, కర్నూలు జిల్లా

స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తోపాటు టీజీటీలోనూ ఉద్యోగం సాధించా



అమ్మా, నాన్న కూలి పని చేస్తారు. ఇంతవరకు వారిపైనే ఆధారపడుతూ వచ్చాను. ప్రభుత్వం కల్పించిన డీఎస్సీ ఉచిత శిక్షణ నా జీవితాన్ని మలుపు తిప్పింది. ఇక్కడ అధ్యాపకుల బోధన ఎంతో ఉపయోగపడింది. ఎస్సీ (గ్రూప్-1) కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) స్టేట్ ఫస్ట్ ర్యాంకుతో పాటు టీజీటీ (సోషల్)లో కూడా ఉద్యోగం సాధించగలిగాను. **- యం.డేనియల్‌కుమార్, శ్రీకాకుళం జిల్లా**

కల నెరవేరింది



మా నాన్న వ్యవసాయ కూలీ. నేను టీచర్ ఉద్యోగం సాధించాలని కలలు కనేవాడిని. అందుకోసం బీఎస్సీ, డీఈడీ చదివాను. కుటుంబ కష్టాల కారణంగా శిక్షణ తీసుకోవడం కుదిరేదికాదు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత హాస్టల్ వసతితో కూడిన శిక్షణను సోషల్ వెల్ఫేర్ శాఖ ద్వారా ఇస్తోందని తెలుసుకుని శ్యామ్ ఇనిస్టిట్యూట్‌ను ఎంచుకున్నాను. అధ్యాపకులు నా విజయంలో కీలకపాత్ర పోషించారు. **- జి.ప్రేమ్‌కుమార్, పశ్చిమ గోదారి జిల్లా**

ప్రభుత్వానికి కృతజ్ఞతలు



మాది బడ్డీ కొట్టు. కోచింగ్ తీసుకోవడానికి ఆర్థిక స్థోమత సరిపోలేదు. ఇటువంటి సమయంలో శ్యామ్ ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ ఇప్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. మూడు నెలలపాటు తీసుకున్న శిక్షణ మా కష్టాలను తీర్చింది. ఇక్కడ పక్కా ప్రణాళికతో శిక్షణ ఇచ్చారు. మాకు చాలా అప్పులు ఉన్నాయి. టీచర్ ఉద్యోగం సాధించడం వల్ల నాకు ధైర్యంగా ఉంది. **- కె.వ్రజేష్, కృష్ణా జిల్లా**

తక్కువ సమయంలోనే సిలబస్ పూర్తి



సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందించిన శిక్షణ చాలా ఉపయోగపడింది. అనుభవం ఉన్న ఫ్యాకల్టీతో తక్కువ సమయంలోనే సిలబస్ పూర్తి చేశారు. టెస్టులు, వాటి వివరణ హైలెట్. ఎస్సీ కేటగిరీలో ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చింది. **- ఎం.శరత్‌కుమార్, పశ్చిమ గోదావరి జిల్లా**

నా జీవితాన్ని మలుపు తిప్పింది



మాది నిరుపేద కుటుంబం. మా చిన్నాన్న ప్రోద్బలంతో ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలనుకున్నా. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ద్వారా శిక్షణకు ఎంపిక కావడం నా జీవితాన్ని మలుపు తిప్పింది. అనుకున్నది సాధించాను. **- ఎన్‌పీఎస్ లక్ష్మయ్య, కర్నూలు జిల్లా**

షోలాపూర్ ఉల్లికి నో ఎంట్రీ



- రాజమహేంద్రవరంలోని రైతు బజార్లలో కిలో రూ.11కు కర్నూలు ఉల్లి విక్రయాలు
- మరో వారం పరిస్థితి ఇంతే
- హోల్‌సేల్ మార్కెట్లో మహారాష్ట్ర పాయలు కిలో రూ.15-రూ.16



రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో మహారాష్ట్ర షోలాపూర్ ఉల్లిపాయల విక్రయాలు నిలిపివేశారు. వీటికి బదులుగా కర్నూలు రకం ఉల్లిపాయలను తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. కర్నూలు ప్రాంత ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణలో జిల్లాలోని రైతుబజార్ల ద్వారా వీటి విక్రయాలు చేపడుతున్నారు. కర్నూలు పాయలకు మార్కెట్ కోసం అన్ని రైతుబజార్లలో మహారాష్ట్ర ఉల్లి విక్రయాలను పూర్తిగా నిలిపివేశారు. కర్నూలు రకం ఉల్లిని రైతు బజార్లలో కిలో రూ.11కే విక్రయిస్తున్నారు. రెండు రోజుల క్రితం కిలో రూ.10కే విక్రయించారు. వాస్తవానికి జిల్లావాసులు మహారాష్ట్ర ఉల్లిపాయలనే ఎక్కువగా వినియోగిస్తారు. రేటు రూపాయి ఎక్కువైనా మహారాష్ట్ర ఉల్లినే కొంటారు. మహారాష్ట్ర ఉల్లితో పోల్చితే కర్నూలు ఉల్లి రంగు, నాణ్యతలో అంతంతమాత్రం కావడమే దీనికి కారణం. దీంతో రైతు బజార్లలో రెండు రకాలు పెడితే కర్నూలు ఉల్లికి మార్కెట్ ఉండదనే కారణంతో మార్కెటింగ్ శాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నో ప్రాఫిట్-నో లాస్ తరహాలో రైతుబజార్లలోని వ్యాపారులు ఈ ఉల్లిని విక్రయిస్తున్నారు. లాభం లేకపోవడంతో ఉల్లి వ్యాపారుల్లో కొంత అసంతృప్తి ఉన్నా అమ్మాల్సిందేనంటూ పై అధికారుల నుంచి ఒత్తిడి ఉండడంతో నోరు మెదపడం లేదు. మహారాష్ట్ర ఉల్లిపాయల ధర బహిరంగ చిల్లర మార్కెట్లలో రూ.25-30 ఉంది. తోపుడు బండ్లు, ఆటోల్లో ఇళ్లకు తీసుకొచ్చి విక్రయించేవాళ్లు మీడియం రకాలను ఆరు కిలోలు రూ.100కు ఇస్తున్నారు. కర్నూలు ఉల్లి తక్కువ ధరకే దొరికినా సాధారణ, దిగువ మధ్య తరగతి ప్రజలు ఒకటి, రెండు కిలోల కంటే ఎక్కువ కొనుగోలు చేయరని, మధ్య తరగతి, సంపన్న వర్గాలు మహారాష్ట్ర ఉల్లిపాయలనే కొంటారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

హోల్‌సేల్‌లో మహారాష్ట్ర నెం.1 ఉల్లిపాయలు కిలో రూ.15-రూ.16

హోల్‌సేల్ మార్కెట్లో మహారాష్ట్ర నెం.1 పాయలు కిలోరూ.15, రూ.16 ఉన్నాయి. వీటిని బహిరంగ మార్కెట్లో చిల్లర వ్యాపారులు రూ.25-30 వరకు అమ్ముతున్నారు. సెకండ్, థర్డ్ క్వాలిటీ కూడా హోల్‌సేల్‌లో తక్కువ ధరకే దొరుకుతున్నాయి. కిలో రూ.12-రూ.13కే దొరుకుతున్నాయి. ఇవి పాత ఉల్లిపాయలు, ఆరుదల పాయలు కావడంతో వినియోగదారులు వీటినే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. గోదావరి జిల్లాల్లో మహారాష్ట్ర రకం ఉల్లిపాయలకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. మహారాష్ట్రలోని షోలాపూర్, నగర్ తదితర ఐదు జిల్లాల నుంచి ఇక్కడి మార్కెట్లకు ఉల్లి వస్తుంటుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రతిరోజూ 500 టన్నుల డిమాండ్ ఉంటుందంటే మహారాష్ట్ర ఉల్లి డామినేషన్ అర్థమవుతుంది. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోనే దాదాపు 300 టన్నుల డిమాండ్ ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారులు చెప్తున్నారు. గతంలో మాదిరిగా ప్రస్తుతం ఇతర ప్రాంతాలకు ఎగుమతులు లేవు. దీంతో మహారాష్ట్ర నుంచి నేరుగా రాజమహేంద్రవరం, జిల్లాలోని ఇతర మార్కెట్లకు వచ్చే ఉల్లిపాయలను లోకల్‌గానే వినియోగిస్తున్నారు. ఒకప్పుడు రాజమహేంద్రవరం ఉల్లిపాయల హోల్‌సేల్ మార్కెట్‌కు కేరాఫ్‌గా ఉండేది. కాలక్రమేణా ఉమ్మడి తూర్పులో ఎక్కడికక్కడ మార్కెట్లు పెరిగాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోట, ప్రత్తిపాడు, బూరుగుపూడి, రావులపాలెం, కొత్తపేట, అమలాపురం ప్రాంతాల్లో ఉల్లి హోల్‌సేల్ మార్కెట్ పుంజుకుంది. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో కర్నూలు ఉల్లిపాయలు దాదాపుగా నిలిచిపోతాయని... పులివెందుల, మైదుకూరు రకాలు ప్రారంభమవుతాయని చెప్తున్నారు. ఈ రకాలు ఎన్ని వచ్చినా మహారాష్ట్ర ఉల్లికి డిమాండ్ తగ్గే అవకాశం లేదనే చెప్పాలి. దీంతో ధరలు కూడా దిగివచ్చే అవకాశం లేదు. అయితే ఉల్లిపాయలను 4 శాతం విదేశాలకు ఎగుమతి చేసుకోవడానికి మహారాష్ట్ర వ్యాపారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని, దీనివల్ల ధర కొంచెం పెరిగే అవకాశం ఉందని హోల్‌సేల్ వ్యాపారి ఒకరు చెప్పారు. ఎగుమతులు 15 శాతం అయితే ధరలు కాస్త పెరిగే అవకాశం ఉందన్నారు.

ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమం వాయిదా

కాకినాడ రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం జరగాల్సిన మెగా డీఎస్సీ-2025 నూతన ఉపాధ్యాయుల నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని భారీ వర్షాల కారణంగా వాయిదా వేసినట్టు కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరులో భారీ వర్షాల కారణంగా అభ్యర్థుల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని వాయిదా వేశారని, నిర్వహణ తేదీలను త్వరలో ప్రకటిస్తారని కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ తెలిపారు.



స్వామి, అమ్మవార్లు, ఇతర ఉపాలయాల్లో దేవతలకు అలంకరించే పట్టు వస్త్రాలు

సత్యదేవుని సన్నిధిలో దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం

- 11 రోజులు వివిధ రూపాల్లో అమ్మవారి అలంకరణ
- రూ 2.75 లక్షలు విలువైన పట్టు వస్త్రాలు అందజేసిన దాత

అన్నవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో విశ్వావసు నామ సంవత్సర దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయ యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ నెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు 11 రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. కనకదుర్గ, వనదుర్గ ఆలయాల్లో ప్రతి నిత్యం కుంకుమార్చనలు, సూర్యనమస్కారాలు, జపాలు, పారాయణలు, సహస్రలింగార్చన జరుగుతాయి. విజయదశమి రోజున హోమ పూర్ణాహుతితో వైదిక కార్యక్రమాలు పూర్తవనుండగా రాత్రి దేవస్థానం హైస్కూలు మైదానంలో శమీ పూజ నిర్వహిస్తారు. దీనికి సంబంధించి ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఈవో వీర్ల సుబ్బారావు ఆదేశాలు జారీ చేశారు.

శరన్నవరాత్రుల్లో స్వామి, అమ్మవార్ల మూలవరులకు, ఉపాలయాలైన యంత్రాలయం, రామాలయం, వనదుర్గ, కనకదుర్గ ఆలయాల్లో కొలువైన దేవతామూర్తుల అలంకరణకు ఒక దాత రూ.2.75 లక్షలు విలువైన పట్టు వస్త్రాలను సమర్పించారు. విజయవాడకు చెందిన రావాడ చిరంజీవిరావు దంపతులు వీటిని దేవస్థానం అధికారులకు గురువారం అందజేశారు.




వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న అతిథులు గోపాలకృష్ణ, బీటీ కృష్ణ

యూఏవీల డిజైన్‌పై వర్క్‌షాప్

జేఎన్టీయూకే, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకేలోని ఐఎస్టీలో అన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్స్ (యూఏవీ) డిజైన్, అసంబుల్ ఫ్లైట్ ఆపరేషన్స్‌పై రెండు రోజులు నిర్వహించే వర్క్‌షాప్‌ను గురువారం ప్రారంభించారు. స్కూల్ ఆఫ్ ఏవియానిక్స్, ఐఎస్టీ, జేఎన్టీయూకే ఆధ్వర్యంలో విభాగాధిపతి ప్రొఫెసర్ కె.పద్మప్రియ అధ్యక్షతన నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌ను డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎ.గోపాలకృష్ణ, డీఐఎస్టీ డైరెక్టర్ డాక్టర్ బీటీ కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. యూఏవీల సాంకేతికత ప్రాధాన్యతను డాక్టర్ డోలాసం దీప్ వివరించారు. పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు దినేష్‌ప్రసాద్ ఎంపిక



అంబాజీపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల జడ్పీ హైస్కూలు 9వ తరగతి విద్యార్థి జి.దినేష్‌ప్రసాద్ ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు ఎం ఎస్‌ఆర్ మూర్తి తెలిపారు. కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 79 కేజీల విభాగంలో ప్రసాద్ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పీడీ ముత్యాల పవన్‌కిషోర్ తెలిపారు. ప్రసాద్‌కు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచ్ బండారు వరలక్ష్మి, ఎంపీటీసీ వనచర్ల దుర్గాభవాని, ఎస్ఎంసీ చైర్మన్ బి.శామ్యూల్‌రాజు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



79 కేజీల విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన దినేష్‌ప్రసాద్

22న పాదగయ పుష్కరిణిలో నీటి తొలగింపు

● పుష్కరిణి వద్ద జల్లుస్నానానికి ఏర్పాట్లు

పిఠాపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని పాదగయ పుష్కరిణిలో నీటిని ఈ నెల 22న తొలగించనున్నారు. మహాలయ పక్షాలు కావడంతో దేశంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పాదగయలో పిండప్రదానాలు చేసి వాటిని పుష్కరిణిలో కలుపుతున్నారు. దీంతో పుష్కరిణిలో నీరు కలుషితమైందని చెప్తున్నారు. ఈనెల 21వ తేదీ మహాలయ అమావాస్య వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని పాదగయ ఈవో కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు. మహాలయ పక్షాలు ముగిసిన వెంటనే 22న పుష్కరిణిలో నీరు తొలగిస్తామని చెప్పారు. అక్టోబరు 2న విజయదశమి పర్వదినం సందర్భంగా పుష్కరిణిలో తెప్పోత్సవం సమయానికి మరలా కొత్త నీరు పెడతామని తెలిపారు. ఈలోగా ఆలయానికి వచ్చే భక్తులు, భవానీ మాలధారులు స్నానాలు ఆచరించేందుకు ఇబ్బందిపడకుండా ఉండేందుకు పాదగయ పుష్కరిణి తూర్పు వైపున జల్లుస్నానాలకు ఏర్పాట్లు చేసినట్టు ఈవో చెప్పారు.

శ్రీలంకలో చిక్కుకున్న మత్స్యకారులు..

వారి కుటుంబాలకు సరుకులు



సాయం చేస్తున్న ఎంపీ కార్యాలయ సిబ్బంది

కలెక్టరేట్ (కాకినాడ), సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులలో రెండు కుటుంబాలకు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు కార్యాలయం నుంచి నిత్యవసర సరుకులను గురువారం అందజేశారు. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ సతీష్‌బాబు ఢిల్లీలో ఉన్న అధికారులతో మాట్లాడి వారి తాజా క్షేమ సమాచారం కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈనెల 12న జాఫ్నా కాయ్ఛ్‌కోర్టు ఈ నలుగురు మత్స్యకారులను వారి పడవతో సహా విడుదల చేయాలని, భారతదేశ సము ద్రజలాల సరిహద్దు వరకు విడిచి పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు శ్రీలంక నౌకాదళాలకు ఆదేశాలు ఇచ్చింది. ఆ ఉత్తర్వులు ఈనెల 26వ తేదీలోపు అమలు చేయాలని పేర్కొంది. ఈ మొత్తం ప్రక్రియను శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూ మత్స్యకారులను వీలైనంత త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు.

సమిశ్రగూడెంలో వరుస దొంగతనాలు

నిడదవోలు, సెప్టెంబరు 18 (ఆంధ్ర జ్యోతి): నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో బుధవారం రాత్రి రెండు చోట్ల దొంగలు పడి నగదు, బంగారం దోచుకుపోయారు. డీ.కొండమ్మకు చెందిన ఇంట్లో సుమారు రూ. 80 వేల నగదు, రెండు కాసుల బంగారు వస్తువులు, రెండు జతల వెండి పట్టీలు, అలాగే కాలువగట్టుపై ఉన్న టీ షాపులో 20 వేల నగదు దోచుకు పోయారని బాధితులు సమిశ్రగూడెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్ఐ బాలాజీ సుందరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

బైక్ దొంగల అరెస్టు ... ఆరు వాహనాలు స్వాధీనం

కె.గంగవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కే.గంగవరం మండలంలో బైక్ చోరీలకు పాల్పడుతున్న వ్యక్తితో పాటు వాటిని కొనుగోలు చేసిన వారిని అరెస్టు చేసినట్టు పామర్రు ఎస్ఐ ఎస్‌కే జానీబాషా తెలిపారు. వివరాలివి. రామచంద్రపురానికి చెందిన పెమ్మిరెడ్డి బాల వెంకట్(బాల) బైక్‌లు దొంగలించి కోటిపల్లికి చెందిన కర్రి సత్యనారాయణ (నాని), గంగవరం గ్రామానికి చెందిన పెంటపాటి వీరబాబుకు విక్రయించాడు. ఈ ముగ్గురిని గురువారం అరెస్టు చేసి రామచంద్రపురం కోర్టులో హాజరుపరిచగా 14 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు. స్వాధీనం చేసుకున్న బైక్‌లను వారి యజమానులకు అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. రామచంద్రపురం సీఐ వెంకట నారాయణ ఆధ్వర్యంలో ముద్దాయిలను పట్టుకున్న బృందాన్ని ఎస్పీ రాహుల్ మీనా, డీఎస్పీ రఘువీర్ అభినందించారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో

వీఆర్వోలకు ఉద్యోగోన్నతి కల్పించాలి



కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రమిస్తున్న వీఆర్వోల సంఘం ప్రతినిధులు

కలెక్టరేట్ (కాకినాడ), సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రామ రెవెన్యూ అధికారులకు ఉద్యోగోన్నతి కల్పించాలని వీఆర్వోల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం కాకినాడ కలెక్టరేట్లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను గ్రేడ్-1 వీఆర్వోలతో భర్తీ చేయాలన్నారు. గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. అనంతరం డీఆర్వో వెంకట్రావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహన్‌రావును కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. అనంతరం పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాడ్రేవు పద్మ, కాకినాడ డివిజన్ అధ్యక్షుడు మేడిశెట్టి కిషోర్, కోనసీమ జిల్లా అధ్యక్షుడు యల్లేశ్వరరావు, కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసు, ఇతర ప్రతినిధులు అప్పల నాయుడు, ఎండీ రాజా, శివరామ్, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ కోసం నిషిద్ధ ప్రాంతం గుర్తింపు

కాకినాడ సిటీ, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పారాదీప్ నుంచి హైదరాబాద్ వరకు నిర్మించిన ఆయిల్ పైప్ లైన్‌కు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో సర్వే నెం.723/3ఎలో 65 సెంట్ల భూమిని నిషిద్ధ ప్రాంతంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు గురువారం జీవో నెం.105 జారీ చేసింది.

అనుమానాస్పదస్థితిలో వివాహిత మృతి

నిడదవోలు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిడదవోలు మండలం శెట్టిపేట గ్రామానికి చెందిన గట్టున సత్యవతి (55) అనుమానాస్పదస్థితిలో గురువారం మృతి చెందింది. మధ్యాహ్నం సత్యవతి సోదరి దేవి ఫోన్ చేయగా స్విచ్చాఫ్ అని వచ్చింది. దీంతో సమీప బంధువైన కూనపురెడ్డి గంగారత్నంకు ఈ విషయం చెప్పగా... ఆమె వెళ్లి చూసేసరికి బాత్‌రూమ్ సమీపంలో రక్తపు మడుగుతో సత్యవతి పడి ఉందని దేవికి సమాచార మిచ్చింది. ఆమె వచ్చి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్ఐ జగన్మోహనరావు తెలిపారు. ఈమె భర్త కొంతకాలం క్రితం మృతిచెందాడు. ఒక్కరే ఇంట్లో నివసిస్తున్నారు. ఈ విషయం తెలియడంతో చుట్టుపక్కల వారు భయాందోళన చెందారు.

జంట హత్యలో కొనసాగుతున్న విచారణ

గొల్లప్రోలు రూరల్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అప్పు తీరుస్తానని రమ్మని చెప్పి ఇద్దరిని హత్య చేసి బావిలో పడవేయడమే గాక, మరొకరిపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై గొల్లప్రోలు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి అనుమానితుడిగా ఉన్న రంపం గంగాధర్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గురువారం మరికొందరిని ప్రశ్నిస్తున్నారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తికి చెందిన రంపం గంగాధర్ అదే గ్రామానికి చెందిన రంపం శ్రీను, తోరాటి సూరిబాబును వారి వద్ద తీసుకున్న బాకీని తీరుస్తానని చెప్పి గ్రామశివారులోని పొలాల్లో ఉన్న బావి వద్దకు తీసుకువెళ్లి అందులో తోసివేసి హత్య చేశాడు. అలాగే కుంపట్ల సూరిబాబు (బాబ్జీ)పై హత్యాయత్నానికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి పలు కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. హతులు దగ్గర నుంచి ఎంత అప్పు తీసుకున్నారు, అప్పు తీర్చమని ఒత్తిడి చేయడమే హత్యకు కారణమా, ఇంకా ఏమైనా ఉన్నాయా, వారి మధ్య ఉన్న వ్యవహారాలు, ఇతర అంశాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు గంగాధర్ మాత్రమే ఈ సంఘటనకు పాల్పడ్డాడని భావిస్తుండగా, ఇందులో మరికొందరి పాత్ర ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. దీనికి అనుగుణంగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

యానాం సబ్ జైలులో ఎన్ఐఏ తనిఖీలు

● హత్య కేసులో ప్రధాన నిందితుడిపై ఆరా

యానాం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): యానాం నియోజకవర్గంలోని ప్రత్యేక సబ్‌జైల్‌లో చెన్నైకు చెందిన ఎన్ఐఏ అధికారుల బృందం గురువారం తెల్లవారు జామున తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలు యానాం, పుదుచ్చేరి జైలులో ఏకకాలంలో జరిగాయి. పుదుచ్చేరి హోంమంత్రి నమశ్శివాయః బంధువు విలియనూర్ భాజపా ఇన్‌చార్జి సెందిల్‌కుమార్ గత 2023వ సంవత్సరం మార్చి 26న రాత్రి పూట ఇంటికి వెళుతున్న సమయంలో బైక్‌లపై వచ్చి కత్తులతో నరికి, నాటుబాంబు వేసి హత్య చేశారు. ఈ సంఘటన అప్పట్లో పుదుచ్చేరి వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా, హత్యలో ప్రధాన నిందితుడు నిత్యానందన్‌తో పాటు మరో 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో నాటుబాంబులు ఉపయోగించడం, తదితర కారణల వల్ల కేసును ఎన్ఐఏకు అప్పగించడంతో విచారణ కొనసాగుతోంది. ప్రధాన నిందితుడు నిత్యానందన్‌తో పాటు మిగిలిన వారందరినీ పుదుచ్చేరిలోని కాలాపేట సెంట్రల్ జైలుకు తరలించారు. అక్కడ జైలులో నుంచే నేర కార్యక్రమాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రధాన నిందితుడిని ఏప్రిల్ నెలలో యానాంకు తరలించారు. మళ్లీ ఇక్కడ కూడా నేర కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్టు ఎన్ఐకే సమాచారం రావడంతో చెన్నైకు చెందిన ఇద్దరు ఎన్ఐఏ అధికారుల బృందం గురువారం యానాం సబ్‌జైల్‌లో తనిఖీలు నిర్వహించారు. విషయాన్ని యానాం జైలు సూపరింటెండెంట్ డాక్టర్ టీ.రవిశంకర్ తెలిపారు.

అన్నవరంలో .. హిజ్రాలకు కౌన్సెలింగ్

● శుభకార్యాల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు



హిజ్రాలకు కౌన్సెలింగ్ ఇస్తున్న అన్నవరం ఎస్ఐ హరిబాబు

అన్నవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అన్నవరం పరిసరప్రాంతాలు, రత్నగిరి కొండపై జరిగే వివాహాది శుభకార్యక్రమాల్లో బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నవరం ఎస్ఐ హరిబాబు హెచ్చరించారు. గురువారం గ్రామంలో ఉన్న హిజ్రాలతో సమావేశమై వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. దారి దోపిడీలు, దొంగతనాలలో హిజ్రాలు పాల్గొన్న సంఘటనలు ఉన్నాయని, పునరావృతమైతే చర్యలు తప్పవన్నారు. హిజ్రాలు సమాజంలో గౌరవంగా జీవించాలని అందుకు ప్రభుత్వపరంగా సహాయసహకారాలు అందిస్తామని, అలాగే ప్రత్యామ్నాయ అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు.

పంట కాలువలోకి దూసుకెళ్లిన పాల వ్యాన్



యండగండి - పామర్రు రోడ్డులో దూసుకెళ్లిన వ్యాన్

కే.గంగవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కే.గంగవరం మండలంలోని పామర్రు యండగండి రహదారిలో గురువారం పంట కాలువలోకి పాలఉత్పత్తులు రవాణా చేసే వ్యాన్ దూసుకుపోయింది. తెల్లవారు జామున అంగర వైపు నుంచి పామర్రు వైపునకు వస్తున్న లారీ కుడి వైపున ఉన్న పంట కాలువలోకి దూసుకెళ్లింది. అక్కడ పొలంలో తాటిచెట్టు ఉండటంతో దానికి ఆనుకుని నిలిచిపోయింది. లేకపోతే బోల్తా పడేది. కాగా, ప్రమాదంలో ఎవరికీ దెబ్బలు తగల్లేదు. డ్రైవర్, క్లీనర్, తదితరులు సురక్షితంగా బయటపడ్డారు. అనంతరం రెండు జేసీబీల సహాయంతో లారీని పైకి తీశారు.

డీజిల్ అక్రమ వ్యాపారం గుట్టురట్టు

» యజమాని సహా డ్రైవర్‌పై కేసు
» ట్యాంకర్ సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు



డీజిల్ ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

రాజానగరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఏవిధమైన అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా డీజిల్ వ్యాపారం సాగిస్తున్న ట్యాంకర్‌ను విజిలెన్స్ అధికారులు గురువారం దాడిచేసి పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ ఎస్.తాతారావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ముందుగా అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సివిల్ సప్లయిస్, లీగల్ మెట్రాలజీ, రవాణా శాఖాధికారులు రాజానగరం మండలం తూర్పుగోనగూడెం సమీపంలోని ఐఎస్‌టీఎస్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఏపీ 39 డబ్ల్యూహెచ్ 3177 మహేంద్ర బొలేరో మినీ ట్యాంకర్ డ్రైవర్ వాహనానికి డీజిల్ కొడుతుండగా ఈ దాడి చేశామన్నారు. ట్యాంకర్ డ్రైవర్ పల్లికొండ రాజేష్ (అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం)ను పట్టుకుని బిల్లులు అడిగితే లేవని బదులిచ్చాడన్నారు. ట్యాంకర్ యజమాని రాజమహేంద్రవరానికి చెందిన మేడిశెట్టి గంగరాజు అలియాస్ రాజేష్ ఆదేశాలతో ఇక్కడ బస్సులకు డీజిల్ కొడుతున్నానని చెప్పాడన్నారు. మొత్తం 983 లీటర్ల డీజిల్ ఇక్కడ కొట్టినట్టుగా తెలుస్తోందన్నారు. ట్యాంకర్‌కు ఏవిధమైన అనుమతులు లేవని, ట్యాంకర్ పంప్‌కు కనీసం సీలు కూడా లేదన్నారు. డీజిల్ విలువ రూ.97,310లుగా అంచనా వేశామన్నారు. ఈ మేరకు ట్యాంకర్ యజమాని, డ్రైవర్‌పై 6ఏ కేసు నమోదు చేయడంతో పాటు ట్యాంకర్‌ను సీజ్ చేశామన్నారు. ఈ దాడిలో సివిల్ సప్లయిస్ అధికారి గొలుగూరి బాపిరాజు, కానిస్టేబుల్ లోవరాజు, శివ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరికి గాయాలు



గోకవరంలో విద్యుత్ పనులు చేస్తున్న దృశ్యం

గోకవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): శరన్నవ రాత్రి ఉత్సవాలకు విద్యుత్ అలంకరణ చేస్తున్న ఇద్దరు యువకులు గురువారం విద్యుదాఘానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. గోకవరంలోని ఆంజనేయస్వామి గుడి సెంటర్‌లో వీరభద్రుడి గద్దెలో దసరా ఉత్సవాలు నిర్వహించేందుకు లైటింగ్ పనులు చేపట్టారు. మండలంలోని కొత్తపల్లికి చెందిన పిల్లల విజయ్‌కుమార్, కోరుకొండకు చెందిన సూరాడి వీరబాబు మరి కొంతమందితో కలిసి ఈ పనులు నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారిపై తొట్టె ఆటోపై ఇనుప స్టాండ్ వేసుకొని విజయ్‌కుమార్, వీరబాబు సీరియల్ సెట్ వైర్లు బిగిస్తుండగా 11కేవీ విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదానికి గురయ్యారు. దీంతో వారిద్దరినీ స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచనతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగానే ఉన్నట్టు సమాచారం.

16 మందికి జైలు, జరిమానా

కాకినాడ క్రైం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 16 మందికి జైలు, జరిమానా విధిస్తూ కాకినాడ 5వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్‌కే షరీన్ గురువారం తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్ 1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు తమ సిబ్బందితో బుధవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మోతాదు దాటి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్లతో పరీక్షించగా 16 మంది పట్టుబడ్డారు. వారిని గురువారం కోర్టులో హాజరుపరచగా నలుగురికి రెండు రోజుల చొప్పున జైలు శిక్ష, మరో 12 మందికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్టు సీఐ రమేష్ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ఆరుగురి అరెస్టు.. రూ.82,260 స్వాధీనం

కొత్తపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కొత్తపేట పాతారామాలయం ప్రాంతంలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఎస్ఐ జి.సురేంద్ర ఆధ్వర్యంలో బుధవారం అర్ధరాత్రి సిబ్బంది దాడి చేశారు. ఈదాడుల్లో ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.82,260 నగదును స్వాధీనం చేసుకుని, కోర్టుకు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

వ్యాన్ ఢీకొని యువకుడి మృతి



పవన్‌కుమార్(ఫైల్)

ముమ్మిడివరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లిపాలెం సెంటర్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. రాజుపాలేనికి చెందిన మోటారుసైకిల్ మెకానిక్ గుబ్బల పవన్‌కుమార్(25) గురువారం పల్లిపాలెం సెంటర్‌లోని మెకానిక్ షాపు నుంచి ఇంటికి వెళుతుండగా కాకినాడ నుంచి అమలాపురం పెళ్లి బృందంతో వెళుతున్న టాటాఎస్ వ్యాన్ అతివేగంగా ఢీకొని కొంత దూరం ఈడ్చుకుపోయింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఐ.పోలవరం మండలం ఐ.పోలవరానికి చెందిన గుబ్బల శ్రీనివాసరావు-సత్యవతి దంపతులు రాజుపాలెంలో స్థిరపడ్డారు. వ్యవసాయం చేసుకుని జీవనం సాగించే శ్రీనివాసరావుకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు పవన్‌కుమార్ మోటారుసైకిల్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. పవన్ మృతితో గ్రామంలోను విషాద ఛాయలు అలుముకున్నాయి. ముమ్మిడివరం పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

సమస్యలను రెండు నెలల్లో పరిష్కరిస్తాం

» కమలంపాలెం పర్యటనలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యులు
» పునరావాస కాలనీ ప్యాకేజీ, గృహ నిర్మాణాలపై ఆరా



సమావేశంలో మాట్లాడుతున్న మానవ హక్కుల సంఘం సభ్యులు

దేవీపట్నం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పోలవరం నిర్వాసితుల సమస్యలను రెండు నెలల్లో పరిష్కరిస్తామని అధికారులు చెప్పారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు ఇంద్రజిత్‌కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి రంపచోడవరం పీవో స్మరణ్‌రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్.. అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలోని కమలంపాలెం పునరావాస కాలనీలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ముందుగా నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు విజయభారతి శయని మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అందిందా? లేదా? గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయా? భూమికి భూమి కేటాయించారా ? లేదా అనే విషయాలు తెలుసుకుని వాటికి సంబంధించి అధికారులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. త్వరలోనే నిర్వాసితులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.సత్యనారాయణ, ఎంపీడీవో కె.స్మాలన్‌రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఐ కె.షరీఫ్ పాల్గొన్నారు.

మౌలిక వసతులపై ఫిర్యాదు

పోలవరం నిర్వాసితుల కోసం నిర్మించిన పునరావాస కాలనీల నిర్మాణంలో నాణ్యత లోపించిందని తాళ్లూరు గ్రామ నిర్వాసితులు మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. కోరుకున్న చోటే పునరావాసం కల్పించడకుండా అధికారులకు నచ్చిన చోట నిర్మించారని కాలనీల నిర్మాణాలు లోతట్టు ప్రాంతంలో నిర్మించడం వల్ల ఇళ్లు ఊట తేలిపోతున్నాయన్నారు. మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేదని వాపోయారు. జీవనోపాధి కోసం మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి, కమిటీ సభ్యుడు గేదల పెద్దసుబ్బారావు.. తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలోని గంగాలమ్మ ఆలయ సమీపంలో దేవీపట్నం గ్రామానికి నిర్మించే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పూర్తికాలేదని, తొమ్మిదెకరాల విషయం కోర్టులో ఉందని తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కస్తామని అధికారులు పేర్కొన్నారు.

డ్వాక్రా రుణాల మంజూరులో వీవోఏ చేతివాటం

సామర్లకోట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పంద్రవాడ గ్రామంలో మహిళా శక్తి సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తున్న రుణ పథకాలలో వెలుగు యానిమేటర్‌గా పనిచేస్తున్న ఒక మహిళ సుమారు రూ.20 లక్షల మేర రుణ మొత్తాల సొమ్ము తన స్వప్రయోజనాలకు వాడుకుని అక్రమాలకు పాల్పడడమే గాక రుణాలు పొందిన 26 సంఘాల సభ్యుల నుంచి అదనంగా మరో 24 నెలల డబ్బులు వసూలు చేసినట్టు సోమవారం కాకినాడ కలెక్టర్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో డీఆర్‌డీఏ ఏజీఎం శివకుమార్ తోపాటు సామర్లకోట వెలుగు ఏపీఎం జగదీశ్వరి పంద్రవాడ గ్రామం చేరుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన ఒక డ్వాక్రా సంఘ సభ్యురాలు చేసిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ చేస్తున్నట్టు సమాచారం. పలు మహిళా సంఘాలకు మంజూరైన రుణ మొత్తాలను సదరు వీవోఏ పక్కదారి మళ్లించినట్టు ఆరో పణలు ఉన్నాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు వీఆర్‌డీఏ ఉన్నతాధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. రెండు రోజులుగా పంద్రవాడ గ్రామానికి చెందిన దత్తత బ్యాంకులైన తిమ్మాపురం కార్పొరేషన్ బ్యాంకు, సామర్లకోటలోని మరో రెండు బ్యాంకులలోనూ, అచ్చంపేటకు చెందిన గోదావరి గ్రామీణ బ్యాంకులోనూ ఆరోపణలకు గురైన వీవోఏ నిర్వహించిన బ్యాంకింగ్ కార్యకలాపాలను ఆయా బ్యాంకు మేనేజర్లతో కలిసి పరిశీలించినట్టు తెలిసింది. గురువారం గ్రామంలో పలు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులను విచారణాధికారుల బృందం స్వయంగా విచారించి నివేదికలను తయారు చేశారు. విచారణ అధికారులు ప్రాథమికంగా రూపొందించిన సమాచారం ప్రకారం సుమారు రూ.20 లక్షల మేర రుణ మొత్తాలను పక్కదారి పట్టించినట్టు అంచనా వేశారు. ఈ విషయమై వెలుగు ఏపీఎంను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు డీఆర్‌డీఏ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నామని, పూర్తి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు.

గోప్యంగా దర్యాప్తు

భార్యను వేధిస్తున్న భర్తకు రిమాండ్

బిక్కవోలు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కండ్రిగ గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సాయిప్రసాద్‌కు ఈ ఏడాది ఏప్రిల్‌లో తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురానికి చెందిన శ్రీదేవితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. 22 ఏళ్ల శ్రీదేవి పుట్టుకతోనే మూగ, చెవిటి. అయితే సాయిప్రసాద్‌కు ఇదివరకే విజయవాడకు చెందిన మహిళతో వివాహమైంది. వారికి ఒక పాప కూడా వుందన్నారు. ఈ విషయాన్ని దాచిపెట్టి శ్రీదేవిని రెండో వివాహం చేసుకున్నాడు.ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరిస్తూ శారీరకంగా, మానసికంగా వేధిస్తుండడంతో శ్రీదేవి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి సాయిప్రసాద్‌తో పాటు అతడి తండ్రి వానబాలుడు అరెస్టు చేశారు. కోర్టుకు తరలించగా రిమాండ్ విధించారని ఎస్ఐ పేర్కొన్నారు.



మాజీ జడ్పీటీసీ గొల్ల జేసుదాస్ కుమారుడు జేస్పాల్‌కు కేకు తినిపిస్తున్న ఎంపీ హరీష్‌మాధుర్

యువత బాధ్యతగా పనిచేయాలి

• ఎంపీ హరీష్‌మాధుర్

అంతర్వేది, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): యువత రాజకీయాల్లో బాధ్యతాయుతంగా పనిచేయాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అన్నారు. గురువారం సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి మూడు తూములు వద్ద గ్రామశాఖ అధ్యక్షుడు పులగం రమేష్ అధ్యక్షతన మాజీ జడ్పీటీసీ సభ్యుడు గొల్ల జేసుదాస్ కుమారుడు జేస్పాల్ రాజకీయ పరిచయ వేదికగా సాగిన కార్యక్రమంలో ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడారు. సఖినేటిపల్లి మండలంలో వైసీపీ ప్రాబల్యం అధికంగా ఉన్న మండలంగా చెప్పినప్పటికీ గత ఎన్నికల్లో మంచి బలాన్ని చేకూర్చారన్నారు. ఈ మండలంలో నాన్న బాలయోగిపై ఉన్న అభిమానంతో పార్టీలకు అతీతంగా ఓటువేసి ఆదరించారని గుర్తు చేశారు. సఖినేటిపల్లిలో మూడు ఎస్సీ పేటలకు కలుపుకుంటూ రూ.కోటి 37లక్షలతో నిర్మాణంలో ఉన్న రోడ్డును త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు మాట్లాడుతూ జేసుదాస్ క్రమశిక్షణ కలిగిన టీడీపీ నేత అని, ఆయన కుమారుడు జేస్పాల్‌ను కూడా తెలుగుదేశం కుటుంబంలోకి తీసుకువచ్చి పార్టీకి యువ నాయకుడిని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కేతా వెంకటలక్ష్మి, రోడ్లు, భవనాలశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబురాజు, సాంస్కృతిక నాట్య కళామండలి డైరెక్టర్ బందెల పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు ముప్పర్తి నాని, గ్రామశాఖ అధ్యక్షుడు పులగం రమేష్, సాయిబాబురాజు, చెల్లుబోయిన శ్రీనివాస్, మంగెన భూదేవి, పప్పుల రమేష్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పని ఒత్తిడి తగ్గించకుంటే..

బోధనేతర పనులకు బాయ్‌కాట్

• యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్



అమలాపురం, మామిడికుదురు యూటీఎఫ్ రణభేరి జాతాలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు

అమలాపురంటౌన్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులపై అదనంగా మోపిన పని భారాన్ని తగ్గించకుంటే బోధనేతర పనులన్నింటినీ బాయ్‌కాట్ చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ హెచ్చరించారు. విద్యారంగంతో ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల స్థాయిలో చేపట్టిన రణభేరి జాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో విజయవంతమైందని జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సురేంద్ర కుమార్, ఎంటీవీఎస్ సుబ్బారావు తెలిపారు. జిల్లాలో జాతా రెండు రోజులపాటు మండపేట, రామచంద్రపురం, యానాం, ముమ్మిడివరం, అమలాపురం, మామిడికుదురు, రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట, రావులపాలెం మీదుగా కొనసాగి పశ్చిమగోదావరిజిల్లా సిద్ధాంతంలో ప్రవేశించిందన్నారు. ఈ జాతాలో రాష్ట్ర కార్యదర్శులు ఎస్.జ్యోతిబసు, ఎన్.అరుణకుమారి, టీవీవీజీఆర్ చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, జీవీ రమణ, కేశవరావు, జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణశాఖల నాయకులు పాల్గొన్నారు.

బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలి

పి.గన్నవరం(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని రాష్ట్ర యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ కోరారు. విద్యారంగ సమస్యలు, ఆర్థికబకాయిలపై యూటీఎఫ్ బైక్ జాతా కార్యక్రమంలో భాగంగా పి.గన్నవరం చేరుకుని అనంతరం మాట్లాడారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతిబసు, జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు పిసురేంద్ర, ప్రధాన కార్యదర్శి ఎంటీవీ సుబ్బారావు, కార్యదర్శులు వరిగేటి రత్నం, కట్టా సురేష్, ఎలిశెట్టి మురళి పాల్గొన్నారు.

25న రణభేరి సభను విజయవంతం చేయాలి

అంబాజీపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఈనెల 25వ తేదీన నిర్వహించే రణభేరి బహిరంగ సభను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కేఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ జ్యోతిబసు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడిజిల్లా రణభేరి జాతా అంబాజీపేటకు గురువారం చేరుకుంది. ఈ జాతాకు మండల యూటీఎఫ్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలపై రణభేరి సభను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, పి.విశ్వప్రసాద్, జి.రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మామిడి కుదురు(ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 25వ తేదీన జరిగే రణభేరి సభను విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్యోతిబసు పిలుపునిచ్చారు. యూటీఎఫ్ రణభేరి బైకు జాతా గురువారం మామిడికుదురులో ప్రవేశించింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండు సెంటర్‌లో జరిగిన సమావేశంలో యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ పేరుకుపోయిన వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, 12వ పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి కేశవరావు పాల్గొన్నారు.

భవిత సెంటర్‌లో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చూపాలి

• సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మమ్మి



విద్యార్థితో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ మమ్మి

పి.గన్నవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): భవిత సెంటర్‌కు వచ్చే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కనబరచాలని డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ జి.మమ్మి సూచించారు. పి.గన్నవరం హైస్కూల్ ఆవరణలో ఉన్న భవిత సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీచేసి అనంతరం మాట్లాడారు. స్కూల్లో విద్యార్థులకు చెప్పే పాఠాలతోపాటు వివిధ అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. అనంతరం స్పీచ్ థెరపీ, ఫిజియో థెరపీ, ఐఈ సంబంధిత అంశాలపై విద్యార్థులకు ఏవిధంగా అమలుచేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. భవిత సెంటర్‌లో జరిగే కార్యక్రమాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట సమగ్ర శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బొరుసు సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.

విర్బెక్ ఆర్థిక సహకారంతో సామాజిక సేవలు



గూడాలలో వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న విర్బెక్ ఆక్వా సంస్థ వైస్ ప్రెసిడెంట్ దిలీప్‌కుమార్

అల్లవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విర్బెక్ ఆక్వా, వెటర్నరీ హెల్త్ ఇఫ్ ఇండియా సంస్థ వ్యాపారాభివృద్ధి లాభాల సీఎస్సార్ నిధులతో దేశ వ్యాప్తంగా సామాజిక సేవలు అందిస్తుందని ఆ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ పి.దిలీప్‌కుమార్ అన్నారు. అల్లవరం మండలం గూడాలలో రూ.5లక్షల నిధులతో నిర్మించిన ఆర్వో ప్యూరిఫైర్ వాటర్ ప్లాంటును గురువారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ దాకారపు చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తమ సంస్థ లాభాల్లో 2 శాతం నిధులను సామాజిక సేవలకు వినియోగిస్తుందన్నారు. ఆక్వా రైతు, నీటిసంఘం ఉపాధ్యక్షుడు పంపిరెడ్డి కాశీ కోరికపై ఆక్వా డీలర్ రుద్రరాజు గోపాలకృష్ణంరాజు ప్రోత్సాహంతో ఈ ప్యూరిఫైర్ ప్లాంటును నెలకొల్పామన్నారు. గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి విర్బెక్ సంస్థ సేవలను పలువురు కొనియాడారు. ఆర్బీఎం ఎంవీవీ సత్యనారాయణ, డీలరు రుద్రరాజు గోపాలకృష్ణంరాజు, ఏబీఎం పి.వెంకటరమణ, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి భాస్కరరావు, యువజన నాయకుడు పోలిశెట్టి నాయుడు, మోకా తాతారావు, కొమాళ్లపల్లి శేష సుబ్రహ్మణ్యశర్మ, మేడిద దొరబాబు, మోకా తాతారావు, బొలిశెట్టి కొండ పాల్గొన్నారు. దిలీప్‌కుమార్, ఎంవీవీ సత్యనారాయణ, ఆర్.గోపాలకృష్ణంరాజుతో ప్రముఖులను సన్మానించారు.

ప్రమాదకర వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

మామిడికుదురు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రమాదకరమైన మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంవో నక్కా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మాకనపాలెం, అప్పనపల్లి గ్రామాల్లో ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం గురువారం జరిగింది. మాకనపాలెంలో జరిగిన కార్యక్రమంలో డీఎంవో పాల్గొని పలు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు గెడ్డం మంగాలక్ష్మి, మద్దాల బాబూరావు, ఎంపీటీసీ పెదబాబు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌కు సత్కారం

రాజోలు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): కడలి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూలు ప్లస్‌కు చెందిన, కలెక్టర్ నుంచి జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న డి.శ్రీనివాస్‌కు ప్రధానోపాధ్యాయులు కె.వెంకటేశ్వరరావు, సర్పంచ్ చొప్పల గుణనాథ్, స్కూలు మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ వడ్లమూడి ప్రకాశరావు గురువారం దుశ్శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

సాహితీ కిరీటి పురస్కారానికి సహజ కవి వెంకట్ ఎంపిక

అంబాజీపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): సాహితీ పట్టాభిషేక మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 28వ తేదీన హైదారాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిర్వహించే కార్యక్రమంలో సహజకవి పొలమూరి వెంకట్‌కు సాహితీ కిరీటి జాతీయ పురస్కారం లభించింది. ఈవిషయాన్ని జాతీయ అధ్యక్షుడు జి.ఈశ్వరీభూషణం తెలిపారు.

ఆరోగ్యవంతమైన మహిళలే కుటుంబానికి బలం

• స్వస్థనారీ.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎంపీపీ



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ గంగాభవానీ

ముమ్మిడివరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యకరమైన మహిళలే కుటుంబానికి వెన్నుముకతో సమానమని ముమ్మిడివరం ఎంపీపీ కోలా గంగాభవాని పేర్కొన్నారు. గురువారం పళ్లవారిపాలెం సచివాలయంలో ఏర్పాటుచేసిన స్వస్థనారీ.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఎంతో ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రధాని మోదీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఎంపీడీవో దీక్షితులు మాట్లాడుతూ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పళ్లవారిపాలెం, క్రాపచింతలపూడి సర్పంచ్‌లు చిక్కం పద్మజ, చింతలపూడి ధననాగమణి, చిక్కం శ్రీనివాసరావు, చింతలపూడి కొండబాబు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ముకుంద, డాక్టర్ పూజ, డాక్టర్ రాగమంజరి, చోడపనీడి కల్యాణి, సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రాజోలు(ఆంధ్రజ్యోతి): కడలి అరవపాలెంలో స్వస్థ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరోగ్యకరమైన మహిళలు-బలమైన కుటుంబం అనే నినాదంతో అక్టోబరు 2వ తేదీ వరకు మహిళలకు ముందస్తు పరీక్షలు నిర్వహిస్తున్నామని పీహెసీ మెడికల్ ఆఫీసర్ ఎస్.దివ్యదర్శిని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధులపై ముందస్తు పరీక్షలు నిర్వహించి స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో త్రినాథ్, హెచ్‌వీ సుజాత, ఏఎన్ఎంలు నాగమణి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీఎస్ దీప్తి, పావని, శిరీష, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలి

అల్లవరం(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోడిలంక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ వై.స్పందన అన్నారు. గురువారం అల్లవరం పంచాయతీవద్ద సర్పంచ్ బొమ్ము బాలవేణి అధ్యక్షతన జరిగిన స్వస్థనారీ.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. నాయకులు కంకిపాటి వీరబాబు, సుంకర సాయి, కంకిపాటి సుబ్బారావు, రాసూరి రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా జనుపల్లిలో సర్పంచ్ గానాల భారతి ఆధ్వర్యంలో స్వస్థనారీ.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బండారులంక పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ గౌతమీ, డాక్టర్ అమృత, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 150 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామానుజం, ఎంపీటీసీ పోలిశెట్టి మంగాదేవి, గోకరకొండ గంగన్నస్వామినాయుడు, జయలక్ష్మి, గానాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం టౌన్‌లో: స్థానిక వడ్డిగూడెం అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ ప్రారంభించారు. మహిళలు, ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుందనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రుద్రరాజునానిరాజు, మెడికల్ ఆఫీసర్ డి.శిరీష, డాక్టర్ సౌమ్య పాల్గొన్నారు.

వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్లు ఇవ్వాలి

• ఈనెల 20న ఆర్డీవో కార్యాలయం, 22న కలెక్టరేట్ వద్ద నిరసన

• జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షుడు వీరభద్రరావు



పి.గన్నవరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

పి.గన్నవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అర్హత కలిగిన వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించాలని జిల్లా వీఆర్ఏల సంఘ అధ్యక్షుడు వీరభద్రరావు కోరారు. రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపుమేరకు మండల స్థాయిలో గురువారం పి.గన్నవరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శాంతియుత నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వీఆర్ఏలకు తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా పేస్కేలు వర్తింపచేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వీఆర్ఏలకు వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 20న రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు వద్ద, 22న జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్ద శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతా మన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సహాయకుల డివిజనల్ అధ్యక్షుడు గోగన్నమఠం ఆంజనేయులు, మండల అధ్యక్షులు ఆకుమర్తి శ్రీకృష్ణశ్రీనివాసరావు, కార్యదర్శి యార్లగడ్డ మహాలక్ష్మి, ఉపాధ్యక్షులు పల్లేరు చిట్టివెంకన్న(లోకేష్), గౌరవ అధ్యక్షులు చిన్నారావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మామిడికుదురు(ఆంధ్రజ్యోతి): వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలంటూ వారు మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన తెలియచేస్తూ నామినీ వీఆర్ఏలను పర్మినెంట్ వీఆర్ఏలుగా గుర్తించాలని, తదితర డిమాండ్లతో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండలశాఖ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, కార్యదర్శి కె.సత్యనారాయణ, ఎం.సుబ్రహ్మణ్యం, యు.కొర్లపాటి, కె.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట(ఆంధ్రజ్యోతి): వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయంవద్ద గురువారం నిరసన దీక్ష చేపట్టారు. వీఆర్ఏలకు పే స్కేలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారికి అందించారు.

ముమ్మిడివరం(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వీఆర్ఏలు అంతా తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమైక్యాంధ్ర ఉద్యమ శిబిరంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ టి.సుభాష్‌కు అందించారు. కార్యక్రమంలో గోదశి సత్యనారాయణ, రావి అర్జునరావు, రామేశ్వరపు శ్రీనివాసరావు, మాగాపు పరశురాముడు, మంగా నాగయ్య, శ్రీనివాసరావు, పులిపే వెంకటేశ్వరరావు, పలువురు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

అమలాపురం రూరల్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, శానిటేషన్ వర్కర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ యూనియన్ జిల్లాశాఖ ప్రతినిధుల బృందం గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ఆరోగ్య బీమా కల్పించాలని, ప్రతీ 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ మధ్యాహ్న భోజన పథక యూనియన్ జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.బేబిసరోజిని, టి.నాగవరలక్ష్మి, జె.సత్యనారాయణ, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.కుసుమ, ఉపాధ్యక్షుడు ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి



విద్యార్థినికి సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

అమలాపురంరూరల్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతీ విద్యార్థి నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని రిసోర్సు పర్సన్ విద్యాసాగర్ పేర్కొన్నారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఎనర్జీ.. 2కే25 హ్యాకథాన్ శిక్షణ గురువారంతో ముగిసింది. మెషీన్ లెర్నింగ్ యూజింగ్ పైథాన్ అనే అంశంపై రిసోర్సు పర్సన్లు విద్యాసాగర్, నాగేంద్ర కీలక అంశాలను ప్రాక్టికల్స్‌తో చూపించి వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జేవీజీ రామారావు అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. విభాగాధిపతి రాజగోపాల్, పరిపాలనాధికారి జక్కం వెంకటకృష్ణారావు, కోఆర్డినేటర్ కె.దుర్గాదేవి పాల్గొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.

స్త్రీనిధి రుణాలపై తనిఖీ

మలికిపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మలికిపురం మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో స్త్రీనిధి రుణాలపై వెలుగు జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2019 నుంచి 54 గ్రామ సంఘాల్లో జిల్లా నుంచి ఏజీఎం స్త్రీనిధి ఆధ్వర్యంలో స్త్రీనిధి రికార్డులను ఏజీఎం హేమలత ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. డ్వాక్రా మహిళలకు స్త్రీనిధి రుణాలను 90 పైసలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. రూ.5లక్షలు పరిమితితో పది మంది సభ్యులకు ఇస్తారని, చెల్లింపులు, వినియోగంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండడం కోసం రికార్డులు తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం షేక్ సయ్యద్, మండల సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి భవానీ, కోశాధికారి కడిమి దివ్య పాల్గొన్నారు.

'రైతులు నానో యూరియాను వాడాలి'

మామిడికుదురు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రతీ రైతు నానో యూరియాను వాడాలని, దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు అన్నారు. గురువారం ఆయన మామిడికుదురు సొసైటీలో చైర్మన్ ఈలి శ్రీనివాస్‌తో కలిసి యూరియా విక్రయాలు పరిశీలించారు. అంబేడ్కర్ కోనసీమజిల్లాకు 22వేల మెట్రిక్ టన్నుల యూరియా దిగుమతి అయిందని, యూరియా గురించి బయపడాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలో 1,56,565 ఎకరాల విస్తీర్ణంలో రైతులు సార్వాసాగు చేశారని, జిల్లాకు 16వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా దానికన్నా అదనంగా యూరియా వచ్చినట్టు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానం ఎంతో శ్రేయస్కరమని, దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, భూములు సారవంతం అవ్వడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. సొసైటీలో ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయన వెంట ప్రకృతి వ్యవసాయ ఏవో కె.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి ఎన్వీవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మన డబ్బులు-మన లెక్కల యాప్‌పై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల సభ్యులు

ముమ్మిడివరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండలం అయినాపురంలో మన డబ్బులు-మన లెక్కల యాప్‌పై ఏపీఎం పీవీవీ రమణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ, మానవహారం వంటి కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులకు యాప్ వినియోగాన్ని వివరిస్తూ ప్రభుత్వం పథకాల కింద లభించే నిధులు, వాటి ఖర్చుల వివరాలు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. గ్రూపు సభ్యులకు అప్పులు, పొదుపుల వివరాలు తెలుసుకునేందుకు ఈయాప్‌ను ప్రవేశపెట్టామన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీఒక్కరు ప్లే స్టోర్‌లోకి వెళ్లి ఉమెన్ పవర్ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే అందులో మన డబ్బులు, మన లెక్కల యాప్ పొందు పరచబడి ఉంటుందన్నారు. ఈ యాప్ ద్వారా ప్రతీ సభ్యుడు ఇంటి నుంచే వారికి పొదుపు ఎంతమంది, అప్పు ఎంత, ఎంత తీసుకున్నారు, ఎంత నిల్వలో ఉంది అన్న సమాచారం తెలుసుకోవచ్చునన్నారు. వారి ఐడీ ద్వారా ఈ వివరాలు తెలుసుకునే సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో ఎల్‌సీసీలు, క్లస్టర్ ఇన్‌చార్జి సీసీలు, వీవోఏలు, డ్వాక్రా సంఘ మహిళలు పాల్గొన్నారు.

నేడు, రేపు పెన్‌డౌన్

మలికిపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఓటీపీ విధానానికి నిరసనగా ఈ నెల 19, 20 తేదీల్లో దస్తావేజు లేఖర్లు సమ్మె చేస్తున్నట్టు మలికిపురం సబ్‌రిజిస్ట్రార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఓటీపీ వల్ల రిజిస్ట్రేషన్లు ఆలస్యమవుతున్నాయని, సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

వార్షిక పన్ను రూ.10లక్షలు దాటితే వృత్తిపన్ను చెల్లించాలి



వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ జగన్మోహన్‌రెడ్డి

అమలాపురం టౌన్, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు తమ వార్షిక టర్నోవర్ రూ.10లక్షలు దాటితే వృత్తి పన్ను చెల్లించాలని అసిస్టెంట్ కమిషనర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యాపారులు తమ టర్నోవర్‌ను బట్టి వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. గురువారం అమలాపురంలో వృత్తి పన్ను చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎస్టీవోలు ఇళ్ల భక్తవత్సలరావు, ఎస్.శ్రీనివాసరెడ్డి, జీవీఎస్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు, ట్యాక్స్ కన్సల్టెంట్లకు అవగాహన కల్పించారు. వర్తకులు సందేహాలను నివృత్తి చేశారు. అవగాహన సదస్సులో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్యవరప్రసాద్, కల్వకొలను తాతాజీ, కంచిపల్లి అబ్బులు, ట్యాక్స్ కన్సల్టెంట్ జిల్లాశాఖ అధ్యక్షుడు పీటీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి కె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛోత్సవ ర్యాలీ

ముమ్మిడివరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి.రవివర్మ ఆధ్వర్యంలో గురువారం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు, చెత్త తొలగింపు తదితర కార్యక్రమాలు చేపట్టారు. స్వచ్ఛోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని కొండాలమ్మచింత, బళ్లగేటు సెంటర్, సీటీవో, సీటీయూ పాయింట్స్‌ను క్లీన్‌చేసి చెత్త వేయరాదనే బోర్డులు ఉంచారు. స్వచ్ఛత అవగాహన ముగ్గును వేయించారు. కమిషనర్ పి.రవివర్మ ప్రజలకు స్వచ్ఛతా సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ర్యాలీ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ సిబ్బంది

మామిడికుదురు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన పి.వసంతనాయుడు-విమల దంపతులు రూ.20,232ను విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలు అందించి అభినందించారు. గురువారం స్వామివారిని 1,800 మంది భక్తులు దర్శించుకున్నారని, వివిధ అర్జిత సేవల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.82,456 ఆదాయంగా వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అమలాపురంరూరల్, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఈదరపల్లి 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం మరమ్మతుల్లో భాగంగా 20వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు గురువారం తెలిపారు. మరమ్మతు పనుల్లో భాగంగా అమలాపురంలోని మెయిన్‌రోడ్డు (ఏజీ రోడ్డు), సీతాపతిరావుపేట, మున్సిపల్ కాలనీ, కూరగాయల మార్కెట్, హనుమాన్ థియేటర్ రోడ్డు, నారాయణపేట, బ్యాంకు రోడ్డు, కె.అగ్రహారం, సూర్యనగర్, పోస్టల్ కాలనీ, వడ్డిగూడెం, హైస్కూలు రోడ్డు ఏరియాలతో పాటు ఈదరపల్లి, ఇందుపల్లి, బండారులంక గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

నేడు మామిడికుదురు మండలంలో..

మామిడికుదురు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు. నగరం, తాటిపాక, మొగలికుదురు, మామిడికుదురు, పాశర్లపూడి, పాశర్లపూడిబాడవ, బి.దొడ్డవరం, పెదపట్నంలంక గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ పనుల కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

టీడీపీ నేత సత్తిబాబుకు ఘన స్వాగతం

అల్లవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అమెరికా పర్యటనను ముగించుకుని స్వగ్రామమైన అల్లవరం చేరుకున్న టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు బండి గుప్తాపు సత్తిబాబు దంపతులకు పలువురు ఘన స్వాగతం పలికారు. బండిగుప్తాపు పాండురంగ, కంకిపాటి వీరబాబు, కంకిపాటి శ్రీకర్, మెరికెల నాగేశ్వరరావు, బండిగుప్తాపు చిట్టివెంకన్న, కంకిపాటి గోపాలకృష్ణ, బండిగుప్తాపు మల్లేశ్వరరావు, చిట్నీడి వేణు స్వాగతం పలికారు.

బాడీబిల్డర్స్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా రామకృష్ణ



ఎన్నికైన బాడీబిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

రాజోలు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): జిల్లా బాడీబిల్డర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సూరంపూడి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పొదలాడలో రియల్ జిమ్‌లో గురువారం జరిగిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వల్లూరి విజయ్‌కుమార్, కార్యదర్శిగా కట్టా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా సూరంపూడి త్రిమూర్తులు, కోశాధికారిగా యాళ్ల జీవన్‌ప్రభాకర్, సభ్యులుగా కాండ్రేగుల రామకృష్ణ, వాసంశెట్టి వెంకటకుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ బాడీబిల్డర్స్ సంఘ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నూతన కార్యవర్గాన్ని తెన్నేటి కిశోర్, బాబి తదితరులు అభినందించారు. ఈనెల 21న భీమవరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనంలో న్యూఆంధ్ర బాడీబిల్డర్స్ అసోసియేషన్ సెక్రటరీ కాశిం ఆధ్వర్యంలో మిస్టర్ ఆంధ్ర ఓపెన్ స్టేట్ లెవెల్ బాడీ బిల్డర్స్ పోటీలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూరంపూడి త్రిమూర్తులు జిల్లా సెక్రటరీ కట్టా శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి గలవారు సెల్: 9553278595, 9490081922లో సంప్రదించాలని వారు కోరారు.





వాడపల్లి ఆలయానికి నగదు కౌంటింగ్ మిషన్ అందిస్తున్న దృశ్యం. పక్క చిత్రంలో విరాళం ఇచ్చిన దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి విశాఖపట్నంకు చెందిన సిరికి అప్పాజీ రావు, శ్రీదేవి దంపతులు రూ.2,00,116 విరాళం అందజేశారు. మండపేటకు చెందిన ఉంగరాల సీతారామప్రసాద్, పద్మావతి దంపతులు రూ.40,116 విరాళం ఇచ్చారు. ఆలయ అధికారులు దాతలకు స్వామివారి చిత్రపటం, శేష వస్త్రం అందజేశారు. ఆలయంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు పరిశీలించారు.

నగదు కౌంటింగ్ మిషన్ బహుకరణ: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గ్రామీణ బ్యాంక్ లక్ష్మీపోలవరం బ్రాంచ్ నగదు కౌంటింగ్ మిషన్‌ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉప కమిషనరుతో పాటు, గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ జి.శ్రీనివాసరావు, ప్లానింగ్ హెడ్ శంకర్, బ్రాంచ్ మేనేజర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లలితా పారాయణం...: వాడపల్లి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. ఆలయ ఆవరణలో పలువురు మహిళలు లలితా పారాయణం పఠించారు.



ర్యాలిలో పేద కుటుంబాలకు నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం

ఆర్డీవో శ్రీకర్

ఆత్రేయపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేదరిక నిర్మూలనే పీ-4 ప్రధాన లక్ష్యమని ఆర్డీవో పి.శ్రీకర్ పేర్కొన్నారు. గురువారం ర్యాలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చింతా శ్యామ్‌కుమార్ సహకారంతో పాఠశాలలో విద్యనభసిస్తున్న ఇద్దరు పేద విద్యార్థుల కుటుంబాలను దత్తత తీసుకున్నారు. అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పీ-4 కార్యక్రమం ద్వారా దత్తత తీసుకునే కార్యక్రమాన్ని ఆర్డీవో చేతుల మీదుగా విద్యార్థుల తల్లిదండ్రులకు నిత్యావసర సరుకులతో పాటు పూతరేకుల తయారీ సామగ్రి, విద్యార్థులకు కావల్సిన విద్యాసామగ్రి అందజేశారు. అనంతరం ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరాన్ని ఆర్డీవో ప్రారంభించి పలువురికి వైద్య సేవలందజేశారు. శ్యామ్ జాదుగర్ మ్యాజిక్ ఫ్యామిలీ సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రకృతి కషాయాలపై అవగాహన కల్పిస్తున్న ఏవో

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ద్రాక్షారామ, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం వెలంపాలెంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెన్నను శ్రీనివాస్ పొలంలో ఉల్లి, వేపకషాయం, అగ్నాస్త్రం డ్రోన్ స్ప్రే చేయించారు. మండల వ్యవసాయాధికారి టీవీఆర్ మణిదీప్ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ కషాయాలు ఉపయోగించుకుని ఖర్చు తగ్గించుకుని తద్వారా ఆదాయం పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

విష ప్రభావం గుర్తులపై రైతులకు అవగాహన

కె.గంగవరం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పురుగు మందుల విష ప్రభావాన్ని వాటిపై ఉన్న గుర్తుల ద్వారా తెలుసుకోవచ్చునని వ్యవసాయశాఖ రామచంద్రపురం ఏడిఏ బి.నాగకుమార్ అన్నారు. గురువారం కుందూరు గ్రామంలో పొలం పిలుస్తోందిలో ఆయన పాల్గొన్నారు. రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అవసరం మేరకు మాత్రమే పురుగు మందులు ఉపయోగించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏవో ఏ.సద్గురుమూర్తి, సొసైటీ అధ్యక్షుడు జగతా వెంకట రమణరావు, సభ్యులు నాయుడు, వీఏఏలు రేవతి, కృష్ణతేజ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న ఏడిఏ నాగకుమార్



ముమ్మిడివరప్పాడు ప్రధాన రహదారి గోతుల్లో చేరిన వర్షం నీరు

కుండపోత వర్షం

రావులపాలెం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలో కుండపోత వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. గురువారం 12 గంటల ప్రాంతం నుంచి 3 గంటల వరకు ఎడతెరిపిలేని వర్షం కురిసింది. రావులపాలెం తహసీల్దారు కార్యాలయం రోడ్డుతో పాటు పలు రహదారుల్లో నీరు నిలిచిపోయింది. ముమ్మిడివరప్పాడు ప్రధాన రహదారికి ఏర్పడిన గోతుల్లో వర్షం నీరు వచ్చి చేరడంతో పలు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పంట పొలాల్లోకి వర్షం నీరు చేరింది.

పాఠశాలకు టేబుళ్లు, కుర్చీ బహూకరణ



పాఠశాలకు టేబుళ్లు బహూకరిస్తున్న మేనేజర్ చంద్రశేఖరరావు

రాయవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెల్లూరు శివారు కృష్ణమ్మ ప్రాథమిక పాఠశాలకు బ్యాంక్ ఆఫ్ బరోడా వితరణతో రెండు టేబుళ్లతో పాటు చైర్‌ను గురువారం బహూకరించారు. బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖరరావు, రామచంద్రపురం డీవైఈవో ప్రత్తి రామలక్ష్మణ మూర్తి చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని డీవైఈవో అన్నారు. కార్యక్రమంలో పీఎంసీ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండపేట

• కొత్తపేట • మండపేట • రామచంద్రపురం

నిత్యాన్నదానానికి విరాళం

మామిడికుదురు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన పి.వసంతనాయుడు, విమల దంపతులు రూ.20,232 విరాళం అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలు అందించారు.



రాయవరం మండలం సోమేశ్వరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



ఆలమూరు మండలం గుమ్మిలేరులో గర్భిణులకు సామూహిక సీమంతాలు జరుపుతున్న దృశ్యం



కపిలేశ్వరపురం మండలం తాతపూడి సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో దుర్గారావుదొర

స్వస్థ నారీ..సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

రాయవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 2 వరకు జరుగుతున్న స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్‌లో భాగంగా గురువారం మండలంలోని సోమేశ్వరం సచివాలయం-2 వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. రాయవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అనిరుధ్, రమ్య పాల్గొని 140 మంది రోగులకు పలు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆరీఫ్, మాజీ సర్పంచ్ వైఆర్కే పరమహంస, సహకార సంఘం చైర్మన్ శాకా కోటేశ్వరరావు, జనసేన నేత శాకా కోటేశ్వరరావు, మణి ప్రసాద్, వీరన్న, పెదకాపు, వెంకన్న, మణికంఠ, నాగు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంతో కుటుంబ సేఫ్

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటే వారి కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటారని వక్తలన్నారు. ఇందులో భాగంగా ప్రధాని మోడీ స్వస్థ నారీ సశక్త్ అభియాన్ పథకం ప్రవేశపెట్టారన్నారు. గుమ్మిలేరులో గురువారం చొప్పెల్ల వైద్యాధికారి లక్ష్మిస్నేహ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. దీన్ని కృష్ణతేజ పేపర్ మిల్లు అధినేత వంక సత్యనారాయణ ప్రారంభించారు. శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు జరిపారు. కార్యక్రమంలో మోదుకూరు సహకార సంఘం అధ్యక్షుడు ఈదల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యం కోసం చేపట్టిన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని బాలాంత్రం సర్పంచ్ చాగంటి సాంబశివరావు అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పేకేరు వైద్యాధికారి ఎం.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఓలేటి కృష్ణమూర్తి, ఈరెళ్ల రాజు, వైద్య సిబ్బంది మూర్తి, రాజశేఖర్, మంగాదేవి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులను గుర్తించి వైద్య సేవలందించాలి

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): మహిళల్లో వచ్చే వ్యాధులను గుర్తించి వారికి వైద్య సేవలందించాలని అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ ఎం.దుర్గారావు దొర అన్నారు. గురువారం మండలంలోని తాతపూడి సచివాలయం వద్ద స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామసర్పంచ్ గూటం శ్రావణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో దుర్గారావుదొర, డీసీహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అంగర పీహెచ్‌సీ వైద్యాధికారి రత్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుత్తుల సురేష్, ఎంపీటీసీ జుత్తుగ వెంకటలక్ష్మి, పలువురు కూటమి నాయకులు, గ్రామ కార్యదర్శి బ్రహ్మాజీ, ఎంపీహెచ్ఈవో మల్లిఖార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు, హెచ్ఎస్ నానిబాబు, హెచ్‌వీ మేరీమణి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని వక్తలన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను రూపొందించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. వానపల్లి పీహెచ్‌సీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పల్లి భీమారావు, గనిశెట్టి వీరేష్, పాలూరి సత్యానందం, మాకే నాగభూషణం, మద్దింశెట్టి ఆదినారాయణ, కోలాబత్తుల సుబ్రహ్మణ్యం, మేడిద వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ, దూనబోయిన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం మండలం కందులపాలెంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, నాయకులు

కందులపాలెంలో...

ద్రాక్షారామ, (ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం కందులపాలెంలో గురువారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ సందీప్ నాయుడు మాట్లాడారు. అనంతరం డాక్టర్ వి.స్వాతి భవానీ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళలు శక్తివంతమైన కుటుంబాన్ని కలిగి ఉంటారన్నారు. కార్యక్రమంలో పలువురు గర్భిణీలకు పరీక్షలు జరిపారు. రెండు అనుమానిత క్యాన్సర్ కేసులు గుర్తించి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.అచ్యుతవేణి, హసన్‌బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు, టీడీపీ నాయకులు పైట్ల గజలక్ష్మి, పీఏసీసీఎస్ త్రిమేన్ కమిటీ చైర్మన్ పైట్ల రాజబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, డివిజనల్ పర్యవేక్షకుడు జి.కమల్‌శేషు, సూపర్‌వైజర్లు డీడీ వైకుంఠ రావు, జి.రత్నం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్యాణ్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహారం స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అహ్మదీయ ముస్లిం నాయకులు

శాంతితో నవ సమాజ నిర్మాణం సాధ్యం

ఆలమూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): శాంతితో నవసమాజ నిర్మాణం సాధ్యమని దీని కోసం అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ నూరుల్ ఇస్లాం శాఖ కృషి చేస్తుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శాఖ నాయకులు అన్నారు. ఆలమూరు మండలం మడికిలో గురువారం నూరుల్ ఇస్లాం శాఖ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు షేక్‌సుల్తాన్, జాతీయ ప్రెస్ ఇన్‌చార్జ్ కె.తారిఖ్ అహ్మద్, ముహమ్మద్ సిరాజ్ అహ్మద్, జావిద్ అహ్మద్‌పాషా, ముహమ్మద్ అక్బర్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రపంచం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి వైపు ప్రపంచాన్ని నడిపించేందుకు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతి సౌభ్రాతత్వాన్ని ప్రోత్సహించే కార్యక్రమాలు, శాంతి సమ్మేళనాలు, సెమినార్లు, చర్చాగోష్టులు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అనేక ప్రాంతాల్లో చర్చాగోష్టులు నిర్వహించామన్నారు. నూరుల్ ఇస్లాం శాఖ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారన్నారు.



కుందూరులో టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

పశువులకు టీకాలు

కె.గంగవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కుందూరు సొసైటీ చైర్మన్ జగతా వెంకట రమణారావు అన్నారు. గురువారం గ్రామంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. గంగవరం పశువైద్యశాల వైద్యురాలు భావనాజ్యోతి ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య సేవలందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై మహిళకు గాయాలు

ఆత్రేయపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి వివాహిత మహిళ గాయాలపాలైంది. పేరవరం ఎస్సీ పేటకు చెందిన కొమ్మరి స్వర్ణకుమారి గురువారం ఇంటి డాబాపై దుస్తులు ఆరబెట్టుకుంటున్న సమయంలో చీర కరెంట్ వైర్లపై పడింది. దాన్ని తీస్తుండగా షాక్‌కు గురై కిందపడి గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది.

సమస్యలు పరిష్కరించాలని వీఆర్‌ఏల ధర్నా



రాయవరంలో నిరసన తెలుపుతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు

రాయవరం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాయవరం తహసీల్దారు కార్యాలయం ఎదుట గురువారం వీఆర్‌ఏలు నిరసన కార్యక్రమం చేపట్టారు. వీఆర్‌ఏల సంఘం గ్రామ అధ్యక్షుడు సీహెచ్ వీరబాబు, గౌరవాధ్యక్షుడు షేక్ ఖాసీం తదితరులు పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ వేమగిరి విక్కి, కోశాధికారి వి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం, (ఆంధ్రజ్యోతి): రావులపాలెం తహసీల్దారు కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలంటూ వీఆర్‌ఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు వీఆర్‌ఏలకు తెలంగాణ తరహాలో పేస్కేల్ వర్తింపచేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందించారు. మండల అధ్యక్షుడు దామోదరం పెద్ద సత్యనారాయణ, సెక్రటరీ మల్లేశ్వరపు వరప్రసాద్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం మండలంలోని వీఆర్‌ఏలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా జరిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివెల నాగేశ్వరరావు, ఎ.శివప్రసాద్, కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ జి.శ్రీనివాస్‌కు తమ డిమాండ్ల పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎం.జె.బాబు, పి.సూర్యప్రకాశరావు, టి.నారాయణరావు, వై.మోహనరావు, డి.నిర్మలకుమారి, వై. మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్ల సాధనకు గ్రామ రెవెన్యూ సేవకులు ఆందోళనబాట పట్టారు. గురువారం ఆత్రేయపురం తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు ధర్నా జరిపి, డిమాండ్లతో నిరసన తెలిపారు.



రావులపాలెం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు



కపిలేశ్వరపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు



టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు

రైతుల అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళిక

రావులపాలెం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొత్తపేట నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సర్పంచ్ కాయల జగన్నాథం అన్నారు. రావులపాలెం టీడీపీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఆయన అధ్యక్షతన రైతు విభాగం సమావేశం జరిపారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20వేలు అందజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో జక్కంశెట్టి వెంకటరమణ, నెక్కంటి వెంకన్న, గుత్తుల శ్రీరాములు, సఖినాల గణపతి, విత్తనాల వెంకటరత్నం, మద్దూరి సత్యనారాయణ, గనిశెట్టి శ్రీరామచంద్రమూర్తి, ఎం.శ్రీను పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ రవికుమార్



మండపేట, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జేవీవీ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన హోమియో వైద్యుడు డాక్టర్ చల్లా రవి కుమార్ నియమితులయ్యారు. ఈయన జేవీవీ శాశ్వత ఆహ్వాని తుడిగా నియామకం పట్ల జేవీవీ రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కేవీవీ సత్యనారాయణ, కోకన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పీవీవీ ప్రసాద్, జి.ఈశ్వరరావు, జిల్లా విద్యా విభాగపు కన్వీనర్ పడాల రామ చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు గొడవర్తి సుధాకర్, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ తదితరులు అభినందించారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

ఆత్రేయపురం, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురానికి చెందిన కొండూరి సాత్విక్ వర్మ ఇంటర్‌లో 990 మార్కులు సాధించాడు. తండ్రి మధుసూదనరాజు అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో విద్యార్థికి పలువురు దాతలు సహకారం అందిస్తున్నారు. గురువారం డాక్టర్ భూపతిరాజు పండేటి రూ.35వేలు, భానుప్రసాదరాజు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నడింపల్లి వెంకటరామారాజు, గాదిరాజు ప్రసాదరాజు, నడింపల్లి లక్ష్మిపతి రాజు, రామరాజు తదితరులు పాల్గొని విద్యార్థికి అండగా ఉంటామన్నారు.



విద్యార్థికి ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం



అంగరలో దసరా ఉత్సవాలకు రాట ముహూర్తం చేస్తున్న దృశ్యం

దసరా ఉత్సవాలకు రాట ముహూర్తం

కపిలేశ్వరపురం, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అంగర గ్రామంలోని విజయదుర్గమ్మ ఆలయం వద్ద గురువారం దసరా ఉత్సవాలకు రాట ముహూర్తం జరిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి, రాటకు పూజలు చేసి వేద మంత్రాల మధ్య ముహూర్తం చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 22 నుంచి జరిగే దేవీ నవరాత్రుల ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

పాత నేరస్తుడి అరెస్టు

మండపేట, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): మండపేట పోలీసు స్టేషన్‌లో 2019లో గాడు సత్యనారాయణపై నమోదైన కేసుకు సంబంధించి రాజమహేంద్రవరం న్యాయస్థానం ఇచ్చిన నాన్ బెయిలబుల్ వారెంట్ నేపథ్యంలో నిందితుడు సత్యనారాయణను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నామని పట్టణ సీఐ దారం సురేష్ చెప్పారు. అదుపులోకి తీసుకున్న సత్యనారాయణను గురువారం రాజమహేంద్రవరం న్యాయస్థానంలో హాజరుపరిచామని ఆయన తెలిపారు.